


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి


ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీడ్
హైదరాబాద్ | 14 మంగళవారం | జనవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 119
Navabhoomi daily fallows..




## సంక్రాంతి సందర్భంగా
# తెలంగాణకు గుడ్ న్యూస్

- నిజామాబాద్ కేంద్రంగా కొత్తగా పసుపు బోర్డ్ ఏర్పాటు
- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- పల్లె గంగారెడ్డిని పసుపు బోర్డు ఛైర్మన్‌గా నియమించినట్లు నోటిఫికేషన్
- మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్న పల్లె గంగారెడ్డి
- తెలంగాణలో పసుపు రైతుల క్రయ, విక్రయాలు, ప్రాసెసింగ్‌కు ప్రోత్సాహం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. నిజామాబాద్ కేంద్రంగా కొత్తగా పసుపు బోర్డ్ ఏర్పాటు చేయనున్నట్లు అనౌన్స్ చేసింది. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా గుడ్ న్యూస్ అందించింది. నిజామాబాద్ కేంద్రంగా కొత్తగా పసుపు బోర్డ్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, పల్లె గంగారెడ్డిని పసుపు బోర్డు ఛైర్మన్‌గా నియమించినట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయంతో తెలంగాణలో పసుపు రైతుల క్రయ, విక్రయాలు, ప్రాసెసింగ్‌కు మరింత ప్రోత్సాహం లభించనుంది. మూడేళ్లపాటు పల్లె గంగారెడ్డి

# అరెస్టు..ఖైదు..బెయిలు

- ◆బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్
- ◆కౌశిక్ రెడ్డిపై ఎమ్మెల్యే సంజయ్ పోలీసులకు ఫిర్యాదు
- ◆కరీంనగర్ నుంచి వచ్చిన పోలీసులు
- ◆న్యూస్ ఛానల్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకొని కరీంనగర్ తరలింపు
- ◆3 కేసుల్లో కౌశిక్‌రెడ్డికి బెయిల్ మంజూరు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన ఓ న్యూస్ ఛానల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి

## తొలిరోజు 1.50 కోట్ల మంది
# పవిత్ర స్నానాలు

- పుష్యపౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
- సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు రాక
- కిటకిలలాడిన వివిధ ఘాట్లు.త్రివేణి సంగమంలో స్నానాలు
- కుంభమేళాపై దృష్టి సారించిన ప్రపంచ మీడియా

2

**ప్రయాగ్‌రాజ్-నవభూమిబ్యూరో**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్‌లో ప్రారంభమైన మహా కుంభమేళా 2025కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారం నాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు

# పల్లె సీమలు కళకళలాడాలి

- సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్న
- తెలుగువారికి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు


2



**అమరావతి-నవభూమిబ్యూరో**

సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారికి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 'సూ





## ఐఈడీని పేల్చిన మావోయిస్టులు.. 10 ఏండ్ల బాలికకు తీవ్ర

**రాయ్‌పూర్-నవభూమి:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో దారుణం జరిగింది. నడిరోడ్డుపై మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలడంతో.. ఓ పదేండ్ల బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించారు. చింతల్నార్ పోలీసు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివార్లలో మావోయిస్టులు ఐఈడీ బాంబును అమర్చారు. అయితే ఆదివారం సాయంత్రం ఆ రహదారి గుండా ఓ బాలిక నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఐఈడీ పేలిపోయింది. దీంతో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో తిమ్మాపురం గ్రామంతో పాటు ఆ పరిసర



ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అక్కడ పోలీసులు కూంబింగ్ ముమ్మరం చేశారు. మావోయిస్టుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే బస్తర్ రీజియన్‌లో ఐఈడీలు అమర్చి పేల్చడం ఇటీవలి కాలంలో సాధారణమైపోయిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ రీజియన్‌లో సుక్మా, బీజాపూర్, నారాయణపూర్ జిల్లాలతో పాటు మరో నాలుగు జిల్లాలు న్నాయి. ఆదివారం బీజాపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఓ సీఆర్పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. జనవరి 10వ తేదీన నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో ఓ వ్యక్తి చనిపోయాడు. జనవరి 6న బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఐఈడీ పేల్చడంతో 8 మంది పోలీసులు, ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోయారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్
మంగళవారం
14 । జనవరి। 2025

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాని మోదీ హామీ ఇచ్చినట్లుగానే.. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినట్లు ఆ రాష్ట్ర సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఆ ఎన్నికలు నిర్వహించడంతోనే తాను విజయం సాధించి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా తాజాగా జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీపై ఒమర్ అబ్దుల్లా ప్రశంసల జల్లు కురిపించారు. ప్రధాని మోదీ మూడోసారి కేంద్రంలో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీనగర్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. అప్పుడే కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. అన్నట్లుగానే 4 నెలలలోపు జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటైనట్లు వెల్లడించారు. ఆ ఎన్నికల ఫలితంగానే ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఉన్నానని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని ప్రాంతాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఎక్కడా రిగ్గింగ్, అధికార దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు లేవని వెల్లడించారు. అదే విధంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తానని ప్రధానమంత్రి హామీ ఇచ్చారని.. త్వరలోనే ఆ హామీని నెరవేరుస్తారని నమ్ముతున్నట్లు చెప్పారు. దాంతో మళ్లీ భారత్‌లో ఒక రాష్ట్రంగా జమ్మూ కాశ్మీర్ అవతరిస్తుందని తెలిపారు. ప్రధాని మోదీ కృషి వల్ల సరిహద్దుల్లో శాంతి భద్రతలు కొలిక్కి వచ్చాయని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

పర్యాటకపరంగా కూడా ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. శ్రీనగర్-లేహ్ హైవేపై సోన్‌మార్గ్ ప్రాంతంలో నిర్మితమైన జడ్-మోడ్ టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ జడ్-మోడ్ టన్నెల్ ప్రారంభంతో ఏ సీజన్‌లోనైనా లడఖ్‌ను చేరుకోవడానికి వీలు అవుతుందని చెప్పారు. దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యాటకుల రాక పెరగనుందని పేర్కొన్నారు. దేశంలో గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ అక్కడి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని చెప్పారు. కాశ్మీర్ యువత చేతిలో రాళ్లను వదిలేసి విద్య, అభివృద్ధి వైపు వెళ్లాలని చూస్తున్నట్లు వెల్లడించారు.

## అతిశీ క్రౌడ్ ఫండింగ్‌కు విశేష స్పందన.. ఒక్కరోజులోనే రూ.18 లక్షలు



**న్యూఢిల్లీ-నవభూమి:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ సీఎం అతిశీ ప్రారంభించిన క్రౌడ్ ఫండింగ్ కు విశేష స్పందన లభించింది. ఈ ఫండింగ్‌ను ప్రకటించిన 24 గంటల వ్యవధిలోనే భారీగా విరాళాలు అందాయి. ఢిల్లీ ఎన్నికల్లో పోటీ కోసం తనకు రూ.40 లక్షలు అవసరమని ఢిల్లీ సీఎం అతిషి ఆదివారం తెలిపిన విషయం తెలిసిందే. ఆప్ ఎల్లప్పుడూ సామాన్యుల నుంచి వచ్చే చిన్న విరాళాల సహాయంతో ఎన్నికల్లో పోరాడిందని చెప్పారు. ఈ మేరకు ఎన్నికల్లో పోటీకి అవసరమైన డబ్బును ప్రజల నుంచి విరాళంగా పొందేందుకు ఆన్‌లైన్ లింక్‌ను విడుదల చేశారు. దాని ద్వారా ఇప్పటి వరకూ రూ.18.56 లక్షలు విరాళంగా వచ్చాయి. 422 మంది దాతలు ఈ విరాళాన్ని అందించారు. కాగా, 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరుగుతాయి. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ఇక ఈ ఎన్నికల్లో అతిశీ కల్కాజీ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ స్థానినికి మరికాసేపట్లో నామినేషన్ కూడా దాఖలు చేయనున్నారు. ఈ క్రమంలో నామినేషన్‌కు ముందు కల్కాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## బిలియనీర్ల గుప్పిట్లో దేశం.. కాంగ్రెస్ తొలి ర్యాలీలో రాహుల్




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై లోక్‌సభలో ప్రతిపక్ష రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు గుప్పించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో మోదీ, కేజ్రీవాల్ విఫలమయ్యారని తప్పుపట్టారు. ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరిందని, పేదవాళ్లు మరితం పేదలుగా మారుతుంటే, సంపన్నులు మరింత సంపన్నులవుతున్నారని అన్నారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అరవింద్ కేజ్రీవాల్ ఒక్కసారైనా అదానీ గురించి మాట్లాడటం మీరు చూశారా? బిలియనీర్ల దేశం మాకవసరం లేదు" అని రాహుల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాహుల్ సోమవారంనాడు శ్రీకారం చుడుతూ సీలాంపూర్ ప్రాంతంలో జరిగిన 'జై బాపు, జై భీం, జై సంవిధాన్' ర్యాలీలో పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ధ్వంసం చేస్తున్నాయని, విద్వేష వ్యాప్తి చేస్తున్నాయని రాహుల్ విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణకు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ 4,000 కిలోమీటర్లు తాను ప్రయాణించానని చెప్పారు. "డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంపై మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతిరోజూ దాడి చేస్తూనే ఉన్నారు. దేశంలోని విద్వేశాన్ని జయించగలిగేది ఒక్క ప్రేమ మాత్రమే. తామేదైనా చేయగలమనే బిలియనీర్ల ఇండియా మాకు అవసరం లేదు. అంబానీ, అదానీ వంటి వారు దేశాన్ని కొనేసి, అన్ని వ్యాపారాలను తమ అధీనంలోకి తెచ్చుకున్నారు" అని రాహుల్ విమర్శించారు.

**కేజ్రీవాల్ చేసిందేమిటి?**

ఢిల్లీని పారిస్‌గా మారుస్తామని, అవినీతిని నిర్మూలిస్తామని కేజ్రీవాల్ ప్రచారం చేశారనీ, కానీ కాలుష్యం పెరిగిందని, ద్రవ్యోల్బణం తారాస్థాయిలో ఉందని రాహుల్ అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్, కులగణనను కేజ్రీవాల్ కోరుకుంటున్నారా అని ప్రజలు ఆయనను ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే గతంలో ఢిల్లీని ఏవిధంగా అభివృద్ధి చేశామో ఆ విధంగా చేసి చూపిస్తామని, ఆ పని కేజ్రీవాల్ కానీ, బీజేపీ కానీ చేయలేదని రాహుల్ స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో 'ఇండియా'కూటమి భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, ఆప్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## ప్రేమ పేరుతో వల.. మూడు పెండ్లిళ్లు

### రెండో భార్య ఫిర్యాదుతో నిందితుడు అరెస్ట్



**జవహర్‌నగర్-నవభూమి:** యువతులకు మాయమాటలతో వల వేస్తాడు.. ఆ తర్వాత ప్రేమిస్తున్నానని పెండ్లి చేసుకుంటాడు.. కొన్ని రోజుల తర్వాత దూరంగా ఉంటాడు. ఇలా మూడు పెండ్లిళ్లు చేసుకుని తప్పించుకు తిరుగుతున్న నిత్య పెండ్లి కొడుకును జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం%ౌ% జవహర్‌నగర్ కార్పొరేషన్, అంబేద్కర్‌నగర్ గబ్బిబాల్‌పేట్‌లో లక్ష్మణరావు(34) ఉంటూ.. ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 2014లో బంధువుల అమ్మాయి అనూషనులో వివాహం చేసుకున్నాడు. ఆమెతో మనస్పర్థల కారణంగా దూ రంగా ఉంటున్నాడు.

ఈ క్రమంలో బాలాజీనగర్‌కు చెందిన లీలావతి(25)ని ప్రేమిస్తున్నానని చెప్పి మెదక్ చర్చిలో 2021లో వివాహం చేసుకున్నాడు. లీలావతికి 2022లో గాంధీ దవాఖానలో బాబు పుట్టాడు. అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇటీవల లక్ష్మణరావు మల్కాజిగిరిలో ఉంటున్నాడని లీలావతి కుటుంబ సభ్యులు తెలుసుకుని నిలదీయగా%ౌ% మరో మహిళ శబరిని వివాహం చేసుకున్నానని చెప్పాడు. దీంతో కంగుతిన్న లీలావతి..ఒకరికి తెలియకుండా మరొకరిని మోసం చేస్తూ ముగ్గురిని వివాహం చేసుకున్న లక్ష్మణరావుపై పోలీసులకు ఫిర్యా దు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడు లక్ష్మణరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## బైక్ ఇప్పిస్తానంటూ బడి విద్యార్థిపై అత్యాచారం.. బీజేపీ రాష్ట్ర ఆర్థిక విభాగం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈమధ్య కాలంలో అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా సామాన్య ప్రజలు ఇలాంటి కేసుల్లో ఇరుక్కుని అరెస్ట్ కావడం, జైలుకు వెళ్లడం వంటివి మనం చాలానే చూశాం. కానీ ఓ మంచి పదవిలో ఉండి.. పది మందికి బుద్ధులు నేర్పించాల్సిన ఓ పెద్ద మనిషి అతిదారుణంగా ప్రవర్తించాడు. లోకం తెలియని ఓ పసి పిల్లపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ముఖ్యంగా ఆమెకు ద్విచక్రవాహనం ఇప్పిస్తానంటూ పలుమార్లు కామవాంఛ తీర్చుకున్నాడు. ఎట్టకేలకు విషయం తెలుసుకున్న బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ప్రస్తుతం జైలుకు వెళ్లాడు. అయితే ఆ పెద్ద మనిషి ఎవరుక, ఈ కేసు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. మధురైకి చెందిన ఎమ్.ఎస్. షా.. తమిళనాడు బీజేపీ రాష్ట్ర ఆర్థిక విభాగం అధినేతగా పని చేస్తున్నారు. అలాగే ఆయన ఓ ప్రైవేటు కాలేజీని కూడా నడుపుతున్నారు. ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే బాధ్యత తీసుకున్న ఆయన.. ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. ముఖ్యంగా మధురైకి చెందిన ఓ 15 ఏళ్ల బాలికపై మనసు పడ్డాడు. ఈక్రమంలోనే ఆమెకు ద్విచక్ర వాహనం ఇప్పిస్తానంటూ ఆశ పుట్టించి ఆపై ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బడికి వెళు _న్నానని చెప్పిన బాలిక ఆయనతో పలుమార్లు గెస్టు హౌజుకు వెళ్లింది. అలా అతడి చేతిలో అత్యాచారానికి గురైంది. అయితే బాలిక వద్ద ఫోన్ ఉండగా.. ఎమ్.ఎస్ షా ఆమెతో టచ్‌లో ఉండేవాడు.

ఈక్రమంలోనే బాలిక తరచుగా.. అతడిని ద్విచక్ర వాహనం ఇప్పించమంటూ అడుగుతోంది. ఎప్పుడూ కూతురు ఫోన్ చూచడం, ఆమె కాస్త అనారోగ్యంగా ఉండడంతో అనుమానం వచ్చిన ఆమె తండ్రి ఆమె ఫోన్ చెక్ చేశాడు. ఈక్రమంలోనే బీజేపీ నాయకుడు ఎమ్.ఎస్ షాతో ఉన్న చాటింగ్ చూసి విస్తుపోయాడు. ఆ తర్వాత కూతురుని నిలదీయగా.. ఆమె జరిగిందంతా పూసగుచ్చినట్లు చెప్పింది. అయితే ఇదంతా 2024లో జరగా.. మార్చి నెలలో మధురై సిటీ ఆల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకుడు ఎమ్.ఎస్ షాపై ఫిర్యాదు చేశాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలోనే ఈరోజు ఎమ్.ఎస్ షాను అరెస్ట్ చేశారు. ఆయన అరెస్టుతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేగుతోంది. చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన అతడికి కఠిన శిక్ష పడేలా చేయాలని కొందరు కోరుతుండగా.. పెద్ద మనిషిగా చలామణి అవుతూ ఇంత దారుణానికి ఎలా పాల్పడ్డారో అర్థం కావట్లేదంటూ మరికొంత మంది ముక్కున వేలేసుకుంటున్నారు.

## బైక్ ఇప్పిస్తానంటూ బడి విద్యార్థిపై అత్యాచారం.. బీజేపీ రాష్ట్ర ఆర్థిక విభాగం అధినేత అరెస్ట్!




**న్యూఢిల్లీ-నవభూమి:** తమిళనాడు బీజేపీ రాష్ట్ర ఆర్థిక విభాగం అధినేత ఎమ్.ఎస్ షాను పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. పోక్సో చట్టం కిందే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్.ఎస్ షా.. పాఠశాలకు చెందిన ఓ 15 ఎళ్ల బాలికకు.. ద్విచక్ర వాహనం ఇప్పిస్తానని చెబుతూ లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆమె తండ్రి గతేడాది మార్చి నెలలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీజేపీ నాయకుడి అరెస్టుతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేగుతోంది.

ఈమధ్య కాలంలో అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా సామాన్య ప్రజలు ఇలాంటి కేసుల్లో ఇరుక్కుని అరెస్ట్ కావడం, జైలుకు వెళ్లడం వంటివి మనం చాలానే చూశాం. కానీ ఓ మంచి పదవిలో ఉండి.. పది మందికి బుద్ధులు నేర్పించాల్సిన ఓ పెద్ద మనిషి అ తి దా ం ంణంగా ప్రవర్తించాడు. లోకం తెలియని ఓ పసి పిల్లపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ముఖ్యంగా ఆమెకు ద్విచక్రవాహనం ఇప్పిస్తానంటూ పలుమార్లు కామవాంఛ తీర్చుకున్నాడు. ఎట్టకేలకు విషయం తెలుసుకున్న బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ప్రస్తుతం జైలుకు వెళ్లాడు. అయితే ఆ పెద్ద మనిషి ఎవరుక, ఈ కేసు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. మధురైకి చెందిన ఎమ్.ఎస్. షా.. తమిళనాడు బీజేపీ రాష్ట్ర ఆర్థిక విభాగం అధినేతగా పని చేస్తున్నారు. అలాగే ఆయన ఓ ప్రైవేటు కాలేజీని కూడా నడుపుతున్నారు. ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే బాధ్యత తీసుకున్న ఆయన.. ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. ముఖ్యంగా మధురైకి చెందిన ఓ 15 ఏళ్ల బాలికపై మనసు పడ్డాడు. ఈక్రమంలోనే ఆమెకు ద్విచక్ర వాహనం ఇప్పిస్తానంటూ ఆశ పుట్టించి ఆపై ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బడికి వెళ్తున్నానని చెప్పిన బాలిక ఆయనతో పలుమార్లు గెస్టు హౌజుకు వెళ్లింది. అలా అతడి చేతిలో అత్యాచారానికి గురైంది. అయితే బాలిక వద్ద ఫోన్ ఉండగా.. ఎమ్.ఎస్ షా ఆమెతో టచ్‌లో ఉండేవాడు.

ఈక్రమంలోనే బాలిక తరచుగా.. అతడిని ద్విచక్ర వాహనం ఇప్పించమంటూ అడుగుతోంది. ఎప్పుడూ కూతురు ఫోన్ చూచడం, ఆమె కాస్త అనారోగ్యంగా ఉండడంతో అనుమానం వచ్చిన ఆమె తండ్రి ఆమె ఫోన్ చెక్ చేశాడు. ఈక్రమంలోనే బీజేపీ నాయకుడు ఎమ్.ఎస్ షాతో ఉన్న చాటింగ్ చూసి విస్తుపోయాడు. ఆ తర్వాత కూతురుని నిలదీయగా.. ఆమె జరిగిందంతా పూసగుచ్చినట్లు చెప్పింది. అయితే ఇదంతా 2024లో జరగా.. మార్చి నెలలో మధురై సిటీ ఆల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకుడు ఎమ్.ఎస్ షాపై ఫిర్యాదు చేశాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలోనే ఈరోజు ఎమ్.ఎస్ షాను అరెస్ట్ చేశారు. ఆయన అరెస్టుతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేగుతోంది. చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన అతడికి కఠిన శిక్ష పడేలా చేయాలని కొందరు కోరుతుండగా.. పెద్ద మనిషిగా చలామణి అవుతూ ఇంత దారుణానికి ఎలా పాల్పడ్డారో అర్థం కావట్లేదంటూ మరికొంత మంది ముక్కున వేలేసుకుంటున్నారు.

## 45 రోజుల పాటు మహా కుంభమేళా.. ఆ 6 రోజులు మాత్రమే కీలకం, ఏ ఏ రోజు అంటే?



ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా ప్రస్తుతం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. కోట్లాది మంది భక్తులు, సాధువులు హాజరు కానున్న ఈ మహా కుంభమేళాకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలోనే **న్యూఢిల్లీ-నవభూమి:** మొత్తం 45 రోజుల పాటు ఈ మహా కుంభమేళా నిర్వహించనున్నారు. ఈ 45 రోజుల్లో 6 రోజులు మాత్రం చాలా కీలకంగా మారనున్నాయి. ఇంతకీ ఆ 6 రోజులు ఏంటి. ఆ 6 రోజుల్లో ఏం చేస్తారు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. 12 కుంభమేళాలకు ఒకసారి అంటే 144 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభమేళా ఇప్పుడు ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ఈ మహా కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఇప్పటికే దాదాపు కోటి మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. ఈ క్రమంలోనే ఈ 45 రోజుల్లో వివిధ రకాల రాజ స్నానాలు చేయనున్నారు. మొత్తం ఆరు రోజుల పాటు ఈ రాజ స్నానాలు జరగనున్నాయి. ఈ మొత్తం మహా కుంభమేళాలో ఈ రాజ స్నానాలే అత్యంత ముఖ్యమైనవి. మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు వివిధ తేదీల్లో ఈ పుణ్య స్నానాలను ఆచరించనున్నారు. ఈ 6 రాజ స్నానాలకు హిందూ పురాణాల్లో ఎనలేని ప్రత్యేకత ఉందని తెలుస్తోంది. మహా కుంభమేళా ప్రారంభం అయిన మొట్టమొదటి రోజున పుష్య పౌర్ణమి సందర్భంగా తొలి రాజ స్నానం జరుగుతుంది. అంటే సోమవారం(జనవరి 13) రోజున తొలి స్నానం పూర్తి అయింది. ఇక ఈనెల 14వ తేదీన మకర సంక్రాంతి సందర్భంగా రెండో రాజ స్నానం నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఈనెల 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా మూడో స్నానం చేయనున్నారు. ఇక నాలుగో రాజ స్నానం ఫిబ్రవరి 3వ తేదీన వసంత పంచమి రోజున జరపనున్నారు. ఫిబ్రవరి 12వ తేదీన మాఘ పౌర్ణమి రోజున ఐదో స్నానం నిర్వహించనున్నారు. చివరిదైన ఆరో రాజ స్నానం మహా కుంభమేళా ముగిసే ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రి రోజున జరుగుతుంది. మహా కుంభమేళా సమయంలో త్రివేణి సంగమంలో స్నానం చేస్తే సమస్త పాపాలు నశించి.. మోక్షం లభిస్తుందని పురాణాల్లో పేర్కొన్నట్లు భక్తులకు ఎనలేని విశ్వాసం.


సాధారణంగా కుంభమేళా దేశంలోని 4 ప్రాంతాల్లో జరుగుతుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్.. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్.. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని.. మహారాష్ట్రలోని నాసిక్‌లలో నిర్వహిస్తుంది. అయితే మహా కుంభమేళా మాత్రం కేవలం త్రివేణి సంగమం అయిన ప్రయాగ్‌రాజ్‌లోనే నిర్వహిస్తారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన సమయంలో ఈ మహా కుంభమేళా ప్రారంభం అవుతుంది. భూమిపై ఏడాది గడిస్తే.. దేవతలకు ఒకరోజుతో సమానం. దేవతలు, రాక్షసుల మధ్య 12 ఏళ్ల పాటు యుద్ధం జరగ్గా.. 12 ఏళ్లకు ఒకసారి పూర్ణకుంభమేళా నిర్వహిస్తారు. ఇక 12 పూర్ణ కుంభమేళాలు అంటే 144 ఏళ్లకు.. అదే సమయంలో దేవతలకు 12 సంవత్సరాలైతే.. భూమిపై 144 సంవత్సరాలకు సమానం అవుతుంది. అందుకే 144 సంవత్సరాలకు ఒకసారి మహా కుంభమేళా జరుగుతుంది.

## డయాబెటిస్‌కు క్యారట్లతో చెక్! డెన్మార్క్ పరిశోధకుల అధ్యయనం



**న్యూఢిల్లీ-నవభూమి:** టైప్-2 మధుమేహంతో బాధపడేవారు క్యారట్లను తినడం వల్ల మేలు జరుగుతుందని డెన్మార్క్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడైంది. సదరన్ డెన్మార్క్ విశ్వవిద్యాలయం పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు తేలాయి. బ్లడ్ సుగర్ స్థాయిలను నియంత్రించడానికి, పేగుల్లో బ్యాక్టీరియాను ఆరోగ్యగంగా, సమతుల్యతతో ఉంచడానికి అవసరమయ్యే శారీరక శక్తిని క్యారట్లు వృద్ధి చేస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు. క్యారట్లు మధుమేహానికి సహజ సిద్ధమైన, దుష్ఫలితాలు లేని చికిత్సగా ఉపయోగపడతాయని వివరించారు. క్యారట్ పొడిని తిన్న ఎలుకలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను ఎక్కువ సమర్థవంతంగా నియంత్రించగలిగినట్లు తమ అధ్యయనంలో వెల్లడైందని వారు వివరించారు.

## రైతులకు గుడ్ న్యూస్.. వచ్చే నెల ఖాతాల్లోకి రూ.10 వేలు



**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బడ్జెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

**వీరికి ఎంతో ఉపయోగం..**


తాజా సమాచారం ప్రకారం రైతుల %వ-ఖ్జ% (ఎలక్ట్రానిక్ కేవైసి) పూర్తి చేసుకున్న వారికే పథకంలో ప్రయోజనం లభిస్తుంది. %వ-ఖ్జ% పూర్తి చేయని రైతులు ఈ పథకం ప్రయోజనాలు పొందలేరు. అయితే గతంలో రైతులు ఏడాదికి రూ. 6 వేలను మూడు వాయిదాలను పొందుతారు. ఇప్పుడు పెంచనున్న రూ.10 వేల మొత్తాన్ని మూడు వాయిదాలలో ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం కింద అందించే మొత్తం రూ.10,000 అందిస్తే రైతులకు వ్యవసాయ పనులు, కూలీలకు, కరెంట్ సహా ఇతర ఖర్చులకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా చిన్న రైతులకు ఈ మొత్తం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నిధులు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.

**పీఎం కిసాన్ నిధి పథకం**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2018 డిసెంబర్ 1న ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా రైతులకు సహాయం అందించడమే ఈ పథకపు ప్రధాన ఉద్దేశం. 18వ విడత విడుదలతో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతులు %ూవీ-ఖ×ూాచీ% పథకం కింద రూ. 3.45 లక్షల కోట్లు అందుకున్నారు. ఈ ఏడాది 19వ విడత నిధులు విడుదల చేయనున్నారు. మరింత సమాచారం కోసం అధికారికి వెబ్‌సైట్ %https://pmkisan.gov.in%/ ను సందర్శించండి.

**2 అంతస్థుల భవంతి అమ్మకం**

హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకానికి కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493



## పోలీసుల అదుపులో 'గాలి' కారు!

**బళ్లారి(బెంగళూరు): నవభూమి:**మూడు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గంగావతి నుంచి బళ్ళారికి వచ్చే సమయంలో ఆయన కాన్వాయ్‌కు వ్యతిరేకదిశలో వాహనాన్ని నడిపినందుకు గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి( కారును గంగావతి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి వెళుతున్న దారిలో జీరో ట్రాఫిక్ నిమయాలను ఉల్లంఘించి నేరుగా జనార్దన్ రెడ్డి కారు నడుపుతూ పుట్‌పాత్‌ను దాటి ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న రోడ్డుపైకి రావడంపై కేసు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్‌లో ఎవరి పేర్లు నమోదు చేయలేదు. నియమాలు ఉల్లంఘించిన వాహనాలను మాత్రమే గంగావతి ట్రాఫిక్ పోలీసులు తీసుకొచ్చి పంచనామా చేశారు.: ప్రయాణంలో తోడు నీడగా..
ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషియల్ మీడియాలో హల్‌చల్ చేసింది. దీనిపై స్పందించిన గాలి జనార్దన్ రెడ్డి బళ్ళారిలో ఏర్పాటు చేసిన పెూ వ ం ల లో పాల్గొనడానికి త్వరగా వెళ్లాల్సి రావడంతో ఇలా చేయాల్సి వచ్చిందన్నారు. అయినా అప్పటికే అరగంటకు పైగా ట్రాఫిక్‌లో వేచిచూడాల్సి వచ్చిందని, ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఎవరూ ప్రజలను ఇబ్బంది పెట్టరాదని సమర్థించుకున్నారు.



## అవినీతి నిర్మూలన ఓ బూటకం

2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అవినీతి వ్యతిరేక ఎజెండా సహాయపడింది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రజలు ఆశగా ఎదురుచూశారు. స్విస్ బ్యాంకుల్లో మూలుగుతున్న అవినీతి మూటలను తెచ్చి తమకు పంపిణీ చేస్తారని భావించారు. కానీ వారి ఆశలు అడియాసలే అయ్యాయి.

ఇటీవలి వారాల్లో అవినీతి మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఒకటి కంటే ఎక్కువ విధాలుగా, అవినీతి ఆరోపణలు బిలియన్లను దాటిన 2012-14 దశను గుర్తు చేస్తుంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (సీపీఐ) 2023 నివేదికలో భారత్ భారీగా పతనమైంది. 180 దేశాలున్న ఈ జాబితాలో 2022లో 85వ స్థానంలో ఉన్న భారత్.. 2023 నాటికి 93వ స్థానానికి పడిపోయింది. మొత్తం స్కోరు 100 స్కేలుపై 40 నుంచి 39కి పడిపోయింది. భారత్‌ను ఆసియా-పసిఫిక్‌లో అత్యంత అవినీతి దేశంగా ఆ నివేదిక పేర్కొంది. అవినీతి అనేది ప్రజల దైనందిన జీవితంలో ఒక వాస్తవం. ఉన్నత పదవుల్లో ఉన్నవారు చట్టానికి అతీతులని, అవినీతికి వ్యతిరేకంగా ప్రస్తుతం ఉన్న చట్టాలను వారు పట్టించుకోరన్నది వాస్తవం. ఎక్కువగా మధ్యతరగతి, కింది స్థాయి అధికారులే పట్టుబడతారు, అదీ కొన్ని సందర్భాల్లో మాత్రమే. పట్టుబడిన తర్వాత మళ్లీ అవినీతి మార్గాలను ఉపయోగించి చాలామంది తప్పించుకుంటారు. అజ్ఞాత దాతల నుంచి పెద్దమొత్తంలో డబ్బును రాజకీయ పార్టీలు సేకరించి ఎన్నికల్లో గెలిచేందుకు ఉపయోగించడంతో ఎన్నికలు అవినీతికి ఆలవాలంగా మారాయి. ఎన్నికల్లో గెలిచిన తర్వాత మళ్లీ అవినీతి మార్గాల ద్వారా డబ్బును సంపాదిస్తారు. ఇతర ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తారు. ఆ డబ్బు అంతా అవినీతి వ్యవస్థలోకి వెళ్తుంది. ప్రతిపక్షంలో ఉన్నవారిపైన, తమను విమర్శించేవారిపైన సెలెక్టివ్‌గా అవినీతి వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారు పాలకులు. తమవారి, తమతో చేతులు కలిపినవారి అవినీతి పాలకులకు కనపడదు. అవినీతి నిరోధక చర్యలకు విశ్వసనీయత లేకపోవడంతో ఎటువంటి ప్రభావాన్ని చూపలేకపోతున్నాయి. న్యాయ వ్యవస్థలు బలహీనపడటం వల్ల ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీతనం తగ్గిపోయిందని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. న్యాయాన్ని నిరంకుశ, అప్రజాస్వామిక నాయకులు నిర్వీర్యం చేస్తున్నారని, లంచగొండితనం, అధికార దుర్వినియోగం అన్ని విభాగాల్లోనూ ఉందని వివరించింది. ఇది ప్రాథమిక హక్కులకు ముప్పుగా పరిణమించింది. పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రజల అణచివేత, పత్రికా స్వేచ్ఛ, ఇతర స్వేచ్ఛలపై జరుగుతున్న దాడులు బలహీనపరుస్తున్నాయి. అవినీతికి ఉత్తమ విరుగుడు పారదర్శకత, అది రాజకీయ పార్టీలతో సహా ప్రభుత్వం, పరిపాలన, సంస్థలలో ఎక్కడా కనిపించడం లేదు. ప్రజలకు వారి హక్కుగా అందాల్సిన ప్రాథమిక సేవలను పొందడానికి కూడా డబ్బు చెల్లిస్తారనే విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వ సేవలను పొందడానికి ప్రతి 10 మందిలో ఏడుగురు లంచాలు ఇస్తున్నారని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ తెలిపింది. దేశంలో చెల్లిస్తున్న లంచాల్లో 73 శాతం తక్కువ ఆర్థిక వర్గాల నుంచేనని నివేదిక పేర్కొంది. కానీ, పెద్దపెద్ద మోసాల కేసులు వెలుగులోకి వచ్చినప్పుడు మాత్రమే అవినీతిపై దృష్టి సారిస్తారు. పేదలను ఎక్కువగా ప్రభావితం చేసే రోజువారీ అవినీతిపై పెద్దగా చర్చ జరగదు. రాజకీయ నాయకులు తెలివిగా ధనిక-పేద అంతరాలను చూపి ఓటర్లను పోలరైజ్ చేస్తారు. పెద్దనోట్ల రద్దును అవినీతి నిర్మూలనకు అతిపెద్ద అడుగుగా ఎన్డీయే ప్రభుత్వం చెప్పుకున్నప్పటికీ అది పెద్దగా ప్రభావం చూపలేదు. కానీ, సంపన్నులపై ఎక్కువగా ప్రభావం చూపిందనే భావనను సృష్టించింది.

ధనవంతులపై ప్రతీకారం తీర్చుకోవాలనే తపనతో పేదలు మొదట్లో దాన్ని భరించారు. ఇది రాజకీయ నాయకుల ఉద్దేశానికి బాగా ఉపయోగపడింది. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయంటే ఎప్పటిలాగే అవినీతి వ్యతిరేక ఎజెండాతో ప్రజల ముందుకు రాజకీయ పార్టీలు వస్తాయి.


# కవిరాజు పుస్తకానికి శత వేడుక



తుమ్మలపల్లి ప్రసాద్

## ప్రజ్ఞాశాలి త్రిపురనేని సూత పురాణానికి వందేళ్లు

రామాయణాన్ని రాసిన వాల్మీకి, మహాభారతాన్ని రాసిన వ్యాసునికి గల స్థానము ప్రపంచంలో మరొకరికి ఉందంటే అది కవిరాజు త్రిపురనేని రామస్వామి కేనని ఆయన రాసిన సూత పురాణము గ్రంథాన్ని ఉద్దేశించి మహాత్మా గాంధీ లాంటివారే విశ్వదాతగా కొనియాడిన దేశోద్ధారక బిరుదాంకితులు కాశీనాధుని నాగేశ్వరరావు అన్నారంటేనే కవిరాజు ఎంతటి ప్రజ్ఞావంతులో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. 1920 - 40 దశకాల్లో బావి విప్లవ దిశగా కృషిచేసిన దక్షిణాది ప్రముఖుల్లో కవిరాజు త్రిపురనేని పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సూత పురాణం గ్రంథాన్ని ఉద్దేశించి భారత ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించిన కెఆర్ నారాయణన్ కొనియాడారు. కవిరాజు త్రిపురనేని 1925 లో సూత పురాణం మూల గ్రంథాన్ని రాశారు. 2025 నాటికి ఈ గ్రంథానికి వందేళ్ళు అవుతుంది. ఈ సంచలన సూత పురాణం కావ్యానికి శతజయంతి వేడుకలు కవిరాజు త్రిపురనేని రామస్వామి జన్మదినం రోజైన జనవరి 15న ప్రారంభమై ఆయన వర్ధంతి 16 జనవరి 2026 నాటికి ముగింపు కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విరివిగా నిర్వహించేం దుకు కవిరాజు రచనల అభిమానులు, నేటి వృద్ధతరం చదువరులు తమ ప్రయత్నాలను మొదలుపెట్టారు. నేటి ఆధునిక కాలంలో యూట్యూబ్ వీడియోలకు అతుక్కుపోయి పుస్తక పఠనం అటకెక్కిన విషయం తెలిసిందే. అయినా వందేళ్ళ కాలం నాటి సూత పురాణం గ్రంథాన్ని గుర్తు చేసుకుని ఒక పుస్తకానికి శత జయంతి పండుగను జరుపుకుంటున్నారంటేనే సూత పురాణం గ్రంథంతో పాటు మూల రచయిత త్రిపురనేని రామస్వామి యొక్క ఇతర రచనల ప్రాధాన్యత, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. సూతుడు అంటే రథాన్ని తోలే వృత్తిని చేసుకునే వాడని, పురాణాలను, వేదాలను పూర్తిగా అధ్యయనం చేసేవాడు సూతుడని అంటారు. (మహాభారతంలో కర్ణుని పెంపుడు తండ్రి సూతుడు) ఇలా సూతుడి పురాణ గ్రంథంతో కలియుగ మానవులకు విజ్ఞానాన్ని అందించే ప్రయత్నం చేశారు కవిరాజు త్రిపురనేని. అష్టాదశ పురాణాలను భయంతో, భక్తితో చదివిన కవిరాజు కి కూడా తన బుర్రలో ఎన్నో సందేహాలు పుట్టాయి. తన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కవిరాజు సూతుడినే ఎంచుకున్నాడంటే సూత పురాణం చదవాల్సిందే. అంతే కాదు కవిరాజు సూత పురాణంతో పాటు అతని ఇతర కావ్యాలను చదివి విజ్ఞాన వంతులు అయిన వారు కోకొల్లలు అని గర్వంగా చెప్పవచ్చు. జాతి పునరుజ్జీవనాన్ని ప్రభోదించే చేవగల సాహిత్యాన్ని ఈ సమాజానికి అందించే ప్రయత్నం చేశారు కవిరాజు త్రిపురనేని. అయితే కవిరాజు సూత పురాణం మూల రచన భాషను చదివేందుకు ఈనాటి పాఠకులకు కొంత ఇబ్బంది కరమే. వ్యవస్త మార్పు కోసం కవిరాజు మూల సూత పురాణం ఒక సాధనంగా పనికి వస్తుందని నాస్తిక ఉద్యమ నేత బి.రామకృష్ణ వచనంలో సూత పురాణాన్ని రెండు భాగాలుగా రాశారు. ఇది ప్రతి అభ్యుదయ భావాలు కలిగిన వారు చదవాల్సిన పుస్తకం సూత పురాణం. చదువు, జ్ఞానం, విజ్ఞానం ఒక కులం గుత్త హక్కులు కావని, వాటిని ఆర్జించే హక్కు ప్రతి ఒక్కరి జన్మహక్కని చాటి చెప్పిన త్రిపురనేని రామస్వామి సూత పురాణం, ఇతర రచనలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం, విద్యా శాఖ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాచీన కాలంలో భారతదేశంలోని బహుళ సంఖ్యాకులైన కింది కులాల, నిమ్న తరగతుల వారికి చదువు అందుబాటులో లేని కారణంగా దేశం అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడవలసి వచ్చింది. కవిరాజు తో పాటు కొంత మంది తమ రచనలతో ప్రశ్నించి, ఎదిరించిన మూలంగా నేడు చదువు అనేది అందరికీ అందుబాటులోకి వచ్చింది. నేడు చదువు అందుబాటులోకి వచ్చినా పుస్తక పఠనం అనేది తగ్గిందనే చెప్పవచ్చు. టెక్నాలజీ చదువులతో, సాఫ్ట్వేర్ మోజులో, డాలర్ ఆర్జనతో సమాజాన్ని చదివే వారు ప్రాచీన కాలం కంటే కూడా ఆధునిక కాలంలోనే తగ్గుతుందా! అనిపిస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే భారతదేశం యొక్క భవిష్యత్తు విజ్ఞానాందకారమే. బుద్ధుని బోధనలు, అంబేద్కర్ పఠనం, త్రిపురనేని రచనలు, ఈ మూడింటి ప్రచారం అత్యావశ్యకతగా ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉంది. కవిరాజు సామాజిక రుగ్మతలను, మత మౌఢ్యాన్ని, చాందస వాదాన్ని, దురాచారాలను ప్రజాహితం కోసం హేతువాదం తో ఎదిరించడానికి తన రచనలనే ఆయుధంగా ఎంచుకున్నారు. ఆ కాలానికి కవిరాజు సాహిత్యం సరిపోయింది. భావి తరాలకు కవిరాజు సాహిత్యం అందించాలంటే సూత పురాణం గ్రంథం శత వార్షికోత్సవమే కాదు, కవిరాజు ఇతర రచనలు కూడా నేటి తరం వారికి అందుబాటులో ఉండాలి, ప్రతి ఒక్కరూ చదివే విధంగా ప్రోత్సాహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే సూత పురాణం గ్రంథం శత వసంతాల సంబరాలకు సార్ధకత చేకూరుతుంది. అందుకు మన వంతుగా చేయూతనిద్దాం.




**తుమ్మలపల్లి ప్రసాద్ - సీనియర్ జర్నలిస్టు,**
**స్టేట్ బ్యూరో చీఫ్ - నవభూమి దినపత్రిక**
**సెల్: 9912010030**


# ఎదగాలంటే... ఒదిగి ఉండాల్సిందే మరి!



సింప్లిసిటీ ఇస్ ద బెస్ట్ పాలసీ ప్లీజ్ నోట్
**ఉన్న ఘనత బట్టి మన్నింతురే**
**కాని**
**పిన్న, పెద్దతనము, నిన్న బోరు**
**వాసుదేవు విడిచి**
**వసుదేవునింతురా?**
**విశ్వదాభిరామ! వినురవేమ!**

దీని అర్థం, మనిషి ఎన్ని గొప్ప గుణాలను కలిగి ఉంటే సంఘంలో అంత గొప్పగా గౌరవించబడతాడు. గొప్పతనానికి వయసుతో నిమిత్తం లేదు. వాసుదేవుడైన శ్రీకృష్ణుడు తన తండ్రి అయిన వసుదేవుని కంటే ఎక్కువగా గౌరవించబడుతున్నాడు. దీనికి కారణం అతని గొప్ప గుణాలే అని యోగివేమన స్పష్టం చేశారు.

అవును ఎవరైనా సరే! వారి స్థితిలో, స్థానాల్లో, స్థితిగతుల్లో, ఎదగాలంటే మొదట విధిగా తగ్గింపు ధోరణిలో ఒదిగి ఉండే తత్వాన్ని అలవర్చుకోవాలి. ఎందుకనగా, ఎదగాలంటే ఒదిగి ఉండాల్సిందే! అహం అనేది కూడదు. అహమే అన్ని సమస్యలకు కారణంగా ఉంటూ అన్నింటికీ అడ్డు వస్తూ అభివృద్ధిని హరించి వేస్తుంది. వ్యవస్థను చిద్రం చేస్తుంది. అహంభావపు పోకడతో అన్ని నేనే, అన్నీ నాకే, అన్ని నావే అంటే కరెక్ట్ కాదు. గడ ఎక్కనేనే, గంతులు వేయ నేనే అంటూ ప్రవర్తిస్తే...అతి చేస్తే అసలు గతి చెడుతుంది. అందుకే అహాన్ని వీడి తగ్గింపు ధోరణిని అలవర్చుకోవాలి. ఎదగాలంటే మరి తగ్గాల్సిందే కదా! ఏదైనా ఇచ్చిపుచ్చుకునే ధోరణి తగ్గింపు తత్వంలోనే కనబడుతుంది. దీనత్వం అనేది దేవుడు మెచ్చే సుగుణం. దాని ప్రతిబింబం తగ్గింపు ధోరణి. ఎందుకంటే, తనను తాను తగ్గించుకుంటే హెచ్చింపబడతారు, తనను తాను హెచ్చించుకుంటే తగ్గించబడతారని ఏనాడో ఈ సత్యం స్పష్టం చేయబడింది. దీనికై స్వీయ నియంత్రణను అలవర్చుకోవాలి. యుద్ధంలో అనేకమంది శత్రువులను హతం చేసే వాడి కన్నా, తన మనస్సును తాను జయిస్తూ అదుపులో ఉంచుకునే వాడే అసలైన వీరుడని, స్వీయ నియంత్రణతో తనను తాను కంట్రోల్లో ఉంచుకునే వ్యక్తిని ఎవరు, ఏది, ఏమి చేయలేరని గౌతమ్ బుద్ధుడు పేర్కొన్నాడు. అవును నిండుకుండ తోణకదు కదూ, ఒట్టికుండే తోణుకునని మన పెద్దలు ఏనాడో చెప్పారు కదా!




అన్ని విషయాలలో తగ్గింపు ధోరణితో, విశ్వాసం, నమ్మకంతో పనులను సమర్ధవంతంగా నిర్వహిస్తే ఖచ్చితంగా విజయాలు ముంగిట నిలుస్తాయి. దీనికై ఓపికతో కార్యాలను నిర్వహించాలి. ఓపిక లాభదాయకం అని చెప్పబడింది కదా! తనను తాను తగ్గించుకుంటూ మంచి ప్రవర్తనతో సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తూ, పదిమందికి సహాయం చేస్తూ, ఆసరగా ఉండే వ్యక్తులు సమాజానికి చాలా చాలా అవసరమైన వారు. వారు ఆదర్శప్రాయులు. వారికందరికీ నా హృదయపూర్వక వందనాలు, శుభాకాంక్షలు. అలాంటి వారిని చూసి ప్రకృతి, సృష్టి పులకరిస్తుంది. సంతోషిస్తుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే వారినే చూస్తూ సృష్టి తన మనుగడ సాగిస్తుంది. ఈ మేరకు గతంలో నేను చదివిన ఓ విషయాన్ని మీ ముందు సమర్పిస్తున్నాను. ఇది యదార్థ సంఘటన సుమా! తనను తాను తగ్గించుకునే తత్వం గల ఒక మహా గొప్ప వ్యక్తి ఒకసారి విమానయానం చేసే సమయంలో తనకు కేటాయించిన సీట్లో సెటిలై వెంటనే పుస్తక పఠనంలో లీనమవుతూ, ముఖ్యాంశాలను నోట్ చేస్తూ అట్టి పనిలోనే పూర్తిగా నిమగ్నమయ్యాడట. ఆయన గారి సీట్ పక్కనే కూర్చున్న మరో గొప్ప ప్రముఖ పేరు గల వ్యక్తి తనను ఈయన గారు గమనించలేదని, గుర్తుపట్టలేదని అంతర మధనం చెందుతూ చివరకు ఆయన గారే తన గూర్చి, తన పేరు ప్రఖ్యాతలు గూర్చి( సెల్ఫ్ డబ్బా) తెలుపుతూ మీరెవరో మరి చెప్పండి అన్నాడట. అప్పుడు పుస్తక పఠనంలో లీనమైన అట్టి మహానుభావుడు చాలా కూల్ గా ఐయామ్ రతన్ టాటా ఇండియా అని, వెంటనే పుస్తక పఠనంలో నిమగ్నమయ్యాడట. దీంతో ఖంగుతిన్న సదరు వ్యక్తి, సదరు ఉన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి గూర్చి తెలుసుకున్న తర్వాత సిగ్గుతో తలదించుకున్నాడట. అవును పనిలో నిమగ్నమైన వారు ఇతర విషయాలను పట్టించుకోరు. అదే కార్యదీక్ష పరుల తత్వం. ఎవరి తగ్గింపు ధోరణి సదా వారికి ఉన్నత స్థానాల్లో నిలబెడుతుంది. తగ్గింపు ధోరణిలో వినయం, విధేయతలు, ప్రధానంగా గోచరిస్తాయి. వినయం విధేయతలు ఉన్నచోట ఇక విజయాలు సర్వసాధారణంగా గమనించబడతాయి. విజయాలు పరంపరగా కొనసాగుతుంటాయి.

నేడు సమాజంలో ఆయా వ్యవస్థల్లో తగ్గింపు ధోరణి లోపించడం, వినయ, విధేయతలు కరువవడంతో అనుకునే రీతుల్లో అభివృద్ధి గమనించబడటం లేదు. వ్యక్తి జీవితాన్ని పర్ఫెక్ట్ గా ఆస్వాదించాలంటే మొదట మంచి నడవడి అలవర్చుకోవాలి. ఉదయం నుండి రాత్రి వరకు కేటాయించబడిన పనులను నిజాయితీ, నిబద్ధతతో చేయడం, పెందలకడనే నిద్రలేవడం, మంచి పుస్తకాలు పఠించడం, రాయడం, కొత్త విషయాలను నేర్చుకోవాలనే తృష్ణ, భగవంతుని యందు భక్తి, ప్రార్థన, ధ్యానం, ఇతరులకు సహాయం చేయాలనే సంకల్పం, ఇలాంటివన్నీ జీవితాన్ని ఒక క్రమబద్ధమైన రీతిలో ఉంచుతాయి. ఇక్కడే క్రమశిక్షణ గోచరిస్తుంది. క్రమశిక్షణ ఉన్నచోట ఇక ఫలాలు క్రమంగా అందుతూనే ఉంటాయి. క్రమశిక్షణ గల జీవితాలలో... వినయం, విధేయతలతో పాటు పదిమందికి ఉపయోగపడటం, అందరూ మెచ్చుకునే పనులు చేయడం, పరోపకార తత్వం, సత్యాన్ని పలుకుతూ ధర్మాన్ని ఆచరించడం, ఇలాంటివన్నీ మంచి నడవడికని సూచిస్తాయి.

మంచితనం వలన మంచి నడవడి, మంచి నడవడి వలన సంఘంలో గుర్తింపు, సంఘంలో గుర్తింపు వలన ఘనత లభిస్తుంది. ఘనత లభించే జీవితాలు ధన్యమైనవి. ఈ లోకంలో మన జీవితం ద్వారా చేసే పనులే మనకు గుర్తింపునిస్తాయి. మనం పోయినా గుర్తుండిపోయేలా చేస్తాయి. మంచి అనేది అసలు చెడిపోని పదార్థం. మంచితనం ఉన్న వ్యక్తిని అందరూ గౌరవిస్తారు వీరే అందరికి ఆదర్శంగా ఉంటూ ఇతరులకు ప్రేరణ, స్ఫూర్తిని కలిగిస్తారు. మంచి వ్యక్తిత్వం, మంచి నడవడి అనేవి మానవత్వానికి వెలకట్టలేనివి.

పురుషులందు పుణ్య పురుషులు వేరయా అంటూ యోగివేమన ఆనాడే స్పష్టం చేశారు. మంచివారు ఏ మాత్రం స్వార్థపరులుగా ఉండరు. ఇతరులను ద్వేషించరు. శత్రువులను సైతం ప్రేమిస్తారు. పరులవి ఏవి ఆశించరు. అబద్దాలకు ఛాన్స్ ఇవ్వకుండా సత్యాన్ని పలుకుతూ, నిజాయితీ, విలువలతో జీవిస్తుంటారు. అలాంటి వారి కోసమే సృష్టి, అందలి ప్రకృతి ఓపికతో వాటి వాటి విధులను నిర్వహిస్తున్నాయి. మంచి నడవడితో జీవిస్తేనే ఆత్మసంతృప్తి లభిస్తుంది. ఆత్మసంతృప్తి అనేది మరెక్కడా లభించదు, ఎక్కడా దొరకదు. మంచితనమే సదా రక్షిస్తుంది. మంచి వ్యక్తిత్వం గలవారు దేనికి వెరువరు, భయపడరు, తలొగ్గరు. వారు ఆదర్శాలను విడువరు. వారికి భగవంతుని ఆశీస్సులు అన్నివేళలా మెండుగా ఉంటాయి. వారే దేవదూతల సమానులు. ఈ స్థితి కంటే ఇంకేం కావాలి మరి.

డాక్టర్ యం. ప్రభుదయాల్
మాజీ సెనేట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ జీవిత సభ్యుడు - ఐఏటిఈ
మండల విద్యాధికారి - కొత్తగూడెం.

# మనలోని దివ్య శక్తిని గుర్తిద్దాం

భక్తి



మానవులు అందరికీ సంబంధించిన ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఆకాశం నుంచి ఒక పెద్ద బండరాయి కింద పడుతోంది. దానికి సరిగ్గా కింద మీరు నిలబడి ఉన్నారు. ప్రస్తుతానికి అది మీరు పైకి చూసినా కనిపించనంత ఎత్తులో ఉంది. కానీ అది కిందికి దూసుకువస్తోంది. అది దగ్గరకు వచ్చినప్పుడు అదేమిటో మీకు తెలుస్తుంది. అప్పుడు అటూ ఇటూ పరుగెత్తి, తప్పించుకోవాలని ప్రయత్నిస్తారు. కానీ అది సాధ్యం కాదు. మీరు పుట్టినప్పుడే అది కింద పడడం మొదలయింది. దాని మీద మీ పేరు రాసి ఉంది. ఎవరి రాయి వాళ్ళమీదే పడుతుంది. దాన్ని తప్పించుకున్నవారు ఎవరూ లేరు. అదే విధి. అదే మృత్యువు.

ఈ లోకంలో ఎంతోమంది దుఃఖంతో, బాధలతో సతమతం అవుతున్నారు. మాయ కోసం పాకులాడుతున్నారు. వాస్తవానికి అందరూ పరుగులు తీస్తున్నది మనసు వెనుకే... అదే మనిషిని మాయ దిశగా పరుగులు పెట్టేలా ప్రేరేపిస్తుంది. అది ఎటువైపు పరుగెత్తిస్తుందో తెలుసుకోవడం చాలా కష్టం. మీ పిల్లాడు సరిగ్గా చదువుకోకపోతే మీకు చాలా బాధ కలుగుతుంది. ఆఫీసులో మీ పని సరిగ్గా పని చెయ్యడం లేదని ఎవరైనా చెబితే బాధపడతారు. కష్టాలను తప్పించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తారు. కానీ మన మీద పడబోయే రాయి గురించి ఆలోచించరు. ఒక విషయం మాత్రం గుర్తించుకోండి. ఇక్కడ ఉన్న ఈ సమయంలోనే మీరు సుఖాన్నైనా, దుఃఖాన్నయినా అనుభవించగలరు. మీ పరిస్థితుల్లో ఏ విధమైన మార్పూ రాకపోయినా... మీరు సంతోషంగా ఉండడం సాధ్యమే. అయితే దానికోసం కళ్ళు తెరిచి, వాస్తవాన్ని గమనించాలి.

మనకు ఏదైనా కీడు జరిగినప్పుడు మన కర్మ అనుకుంటాం. కానీ కారణం కర్మకాదు, మన మనసును మనం అనుసరించడం. ఇది వాస్తవం. మనం నిందించాల్సింది కర్మను కాదు. కానీ ఈ వాస్తవాన్ని మనం గమనించం. కష్టాలు, బాధలు అధికమయినప్పుడు మనం తల్లడిల్లిపోతాం. అప్పుడయినా... ఆ పరబ్రహ్మ మన హృదయంలో కొలువై ఉన్నాడని గుర్తుకు తెచ్చుకోవాలి. ఆ సంగతి మరచిపోతే మన జీవితం అంధకారం అవుతుంది. త్రిమూర్తులు సైతం ధ్యానించే దివ్యశక్తి మన హృదయంలో ఉందని గుర్తించినప్పుడు... దుఃఖ బాధల నుంచి బయటపడగలం.

జీవితంలో ఏం చేసినా, ఎంత సాధించిన 'రాయి' (మృత్యువు) ఎప్పుడో ఒకప్పుడు మీద పడుతుందనే విషయాన్ని మరచిపోకండి. ఈలోగానే మీలో ఉన్న దివ్యశక్తి అనుభూతిని పొందండి. ఎందుకంటే అది శాంతికి నిలయం, మోక్షానికి మార్గం. రాయి మీ మీద పడేలోపు ఆ అనుభూతిని పొందితే... మీ జీవితం పూర్తిగా సఫలమైనట్టే.

## కంటి ఆరోగ్యాన్ని కపాడే ఎరుపు రంగు ఆహారాల గురించి తెలుసా..!



చూడడానికి అందంగా ఆకర్షణగా కనిపించే దానిమ్మ, టమాటా వంటి వాటిలో ఎన్ని పోషకాలు దాగున్నాయో..తెలుసా. రెడ్ కలర్ ఫుడ్స్ అందంగా కనిపించడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి ఎరుపు రంగు ఆహారాలు మేలు చేస్తాయి...ఆరోగ్యకరమైన ఎరుపు రంగు ఆహారాలలో కూరగాయలు, పండ్లను గురించి అవి ఇచ్చే ఆరోగ్యం గురించి తెలుసుకుందాం.

**ఎరుపు రంగు ఆహారాలు ఏమిటి?**

ఎరుపు రంగు ఆహారాలు పండ్లు, కూరగాయలు ప్రధానంగా లైకోపీన్, ఆంథోసైనిన్‌లు, బీటాలైన్‌ల వంటి సమ్మేళనాల ఉనికి కారణంగా ఎరుపు వర్ణద్రవ్యాన్ని కలిగి ఉంటాయి. ఎర్రటి ఫుడ్స్‌లోని సమ్మేళనాలు శక్తివంతమైన రంగును కలిగి ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

1. గుండె ఆరోగ్యం

రెడ్ ఫుడ్స్, ముఖ్యంగా టొమాటోలు, లైకోపీన్‌ను కలిగి ఉంటాయి, ఇది గుండె రక్షిత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. లైకోపీన్ రక్తపోటును తగ్గిస్తుంది. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బయోసైన్స్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన 2021 అధ్యయనంలో పుచ్చకాయలో లభించే పొటాషియం, గుండె జబ్బులను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని తేల్చింది. మంచి జీర్ణ ఆరోగ్యానికి వేసవిలో తీసుకోవాల్సిన డ్రింక్స్ ఇవే..

2. క్యాన్సర్ నివారణ

# పైగాల ప్రాభవం

**వేల ఎకరాల ఎస్టేట్లు... కళ్లు చెదిరే కోట్ల విలువైన ఆభరణాలు... అందమైన ప్యాలెసులు... పైగా నిజాంకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులు. అయినా హైదరాబాద్‌కు చెందిన రాజ కుటుంబీకులు ప్రతి చోటా తమ హోదాను, అహంకారాన్ని ప్రదర్శించేవారుకాదు. పైగా కళలకు రాజధానిగా హైదరాబాద్‌కు పేరు రావటానికి వీరు చేసిన కృషి ఎంతో ఉంది. అలాంటి ఒక రాజ కుటుంబీకుడు జహీర్ యార్ జంగ్! సాలార్ జంగ్ అంకుల్ తర్వాత నాకు అత్యంత ఇష్టుడు. నిజాంకు అత్యంత సన్నిహితుడైన మొయిన్ ఉద్‌దౌలా కుమారుడు. ప్రస్తుతం జహీరాబాద్ ఆయన పేరిట ఏర్పడిందే.**





నిజాం పెయిర్ (కాళ్లు) దగ్గర కూర్చునే సేవలకు 'పైగా'లు అనే పేరు వచ్చింది. అలాంటి పైగాలలో ప్రముఖుడు అమీరే పైగా. వీరి తర్వాత బాగా పేరు పొందిన వ్యక్తి జహీర్. నా చిన్నతనంలో నిజాం సంస్థానంలో పైగాలకు ప్రత్యేక స్థానముండేది. వీరి జాగీర్‌లలో వందల కొద్దీ గ్రామాలు ఉండేవి. జహీర్ అంకుల్ జాగీర్‌లో నాకు గుర్తున్నంత వరకు 320కు పైగా గ్రామాలు భాగంగా ఉండేవి. ప్రస్తుత జహీరాబాద్ ప్రాంతంలో మా నాన్న రాజా ధన్‌రాజ్‌గిర్‌కు నాలుగు వేల చెట్లతో ఒక గంధపు తోట కూడా ఉండేది. ఆ తోటలో ఫార్మ్‌హౌస్ ఉండేవి. షోలాపూర్ వెళ్లే దారిలో మేము అప్పుడప్పుడు ఆగుతూ ఉండేవాళ్లం. జహీర్ అంకుల్‌కు నలుగురు పిల్లలు. ముగ్గురు అబ్బాయిలు. ఒక అమ్మాయి. మా తమ్ముడు మహేంద్రగిర్‌ని ఆమె ప్రేమించి పెళ్లి చేసుకుంది. దాంతో మా మధ్య చుట్టరికం కూడా ఉంది.

జహీర్ అంకుల్ అనగానే నాకు ముందు గుర్తుకొచ్చేది క్రికెట్. వాళ్ల నాన్నగారు నవాబ్ మొయిన్ ఉద్‌దౌలాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. దేశంలో రకరకాల క్రికెట్ జట్లు వచ్చి ఆడటానికి వీలుగా సరూర్ నగర్‌లో తన ప్యాలెస్ వద్దే ఒక స్టేడియం కట్టించారు. ఆటగాళ్లను స్టేడియంకు తీసుకువెళ్లటానికి నాన్న ప్రత్యేకంగా ఒక బస్సు కొన్నారు. ఆ బస్సు పేరు సుల్తానా. ఇక మొయిన్ ఉద్‌దౌలా ప్యాలెస్ నుంచే ఆయన క్రికెట్ చూసేవారు. ఆయన అలా మ్యాచ్ చూస్తూనే మరణించారు. ఆ సమయంలో 'బెక్రమ్ ఉదౌలా ట్రోఫీ' అత్యంత ప్రతిష్టాత్మకమైనది. ఈ ట్రోఫీ గెలిచిన వారికి బంగారంతో చేసిన కప్... రన్నర్‌పకు వెండితో చేసిన కప్‌లు ఇచ్చేవారు. మూడు సంవత్సరాలు వరుసగా గెలిస్తే రోలింగ్ కప్ ఇచ్చేవారు. దీని కోసం విజయనగరం లెవెన్, నవాబ్ మెయిన్ ఉద్ దౌలా 11, అలీగఢ్ యూనివర్సిటీ, హైదరాబాద్ స్టేట్, లాహోర్ స్టేట్, ముంబయి, ధన్‌రాజ్ లెవెన్‌లు (ఇది మా టీమే) పోటీ పడేవి. నాన్నకు క్రికెట్ అంటే పిచ్చి. అందువల్ల ఎప్పుడూ మా టీమ్ గెలవాలని ప్రయత్నించేవారు. మా టీమ్‌లో ముస్తాక్, సి.కె.నాయుడు, పాటియాలా యువరాజు తదితరులు ఆడేవారు. దీంతో మా టీమ్‌కు మంచి క్రేజ్ ఉండేది. సి.కె.నాయుడు మా ఇంటికి వచ్చినప్పుడు... ఆయన బాల్ వేస్తుంటే నేను షటిల్ బ్యాట్‌తో క్రికెట్ ఆడేదాన్ని. టోర్నీ విషయంలో కూడా రకరకాల వివాదాలు చెలరేగుతూ ఉండేవి. విజయనగరం లెవెన్ జట్టు వరుసగా మూడుసార్లు గెలిచింది. లెక్క ప్రకారమైతే కప్పును ఇచ్చేసి రోలింగ్ షీల్డ్‌ను తీసుకోవాలి. కానీ విజయనగరం మహారాజు విజ్జి... కప్పును ఇవ్వటానికి ఇష్టపడలేదు. దాంతో నవాబ్ మొయిన్ ఉద్‌దౌలా కొత్త కప్పును చేయించాల్సి వచ్చింది. నాన్న టీమ్‌కు కూడా రోలింగ్ షీల్డ్ వచ్చింది. ఈ టోర్నీలో ప్రతిభ ప్రదర్శించిన వారికి మొయిన్ ఉద్‌దౌలా బంగారు నాణేలు బహుమతిగా ఇచ్చేవారు.

జహీర్ అంకుల్ కుమారుడు కుతుబ్, ప్రిన్స్ ముఖ?రంఝా, మహేంద్రగిర్ ప్రాణ స్నేహితులు. ముఖ?రం ఝా, మహేంద్రగిర్ ఎప్పుడూ కుతుబ్‌తోనే ఉండేవారు. వీళ్లందరికీ కార్ల పిచ్చి ఉండేది. ఆ రోజుల్లో ఖార్దార్ అనే పెద్ద ప్రొడ్యూసర్ ఉండేవారు. ఆయన ఇల్లు మెరైన్ డ్రైవ్‌లో ఉండేది. ఖార్దార్‌కు ఇద్దరు అందమైన అమ్మాయిలు ఉండేవారు. వారి కంట్లో పడటం కోసం ఈ ముగ్గురూ వాళ్లింటి ముందు కాపలా కాస్తూ ఉండేవారు. కుతుబ్ ముంబయి వచ్చినప్పుడు మా ప్యాలెసలోనే ఉండేవాడు. తను, మహేంద్రగిర్ గట్టిగట్టిగా మాట్లాడుకుంటూ ఉండేవారు. ఎంత పెద్దగా మాట్లాడేవారంటే... ఆ మాటలు దూరంగా ఉన్న నా రూమ్‌కు కూడా వినిపించేవి. నేను వెళ్లి గట్టిగా మాట్లాడవద్దని చెబుతూ ఉండేదాన్ని. కుతుబ్ మొదట్లో పెళ్లికి ఇష్టపడేవాడు కాదు. ఎన్ని సంబంధాలు వచ్చినా తిరగగొట్టేసేవాడు. దాంతో ఒక రోజు జహీర్ అంకుల్... కుతుబ్‌ను, మహేంద్రగిర్‌ను పిలిచి... "మీరు పెళ్లి చేసుకుంటే మంచి కారు బహుమతిగా ఇస్తా" అన్నాడు. కుతుబ్ మనసు మారింది. పెళ్లి సమయానికి జహీర్ అంకుల్... కుతుబ్‌కు ఒక మంచి కారు బహుమతిగా ఇచ్చాడు. జహీర్ యార్‌జంగ్ ఏకైక కుమార్తె కరీమ్ పాషాను రాజా మహేంద్రగిర్ వివాహం చేసుకున్నాడు.

ఆ రోజుల్లో రాజ కుటుంబీలను ఎంతో ఆదరంతో చూసేవారు. పాటియాలా యువరాజు క్రికెట్ టోర్నమెంట్ ఆడటానికి వచ్చినప్పుడు మా ఇంటికి వస్తూ ఉండేవారు. ఒకసారి ఆయన నిజాంను కలిశారు. ఆయన స్టైల్ నిజాంకు చాలా నచ్చింది. దాంతో పాటియాలా మహారాజును కూడా హైదరాబాద్‌కు ఆహ్వానిస్తూ ఒక ఉత్తరం రాశారు. సాధారణంగా యువరాజు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు రాజ్‌భవన్‌లో నివసించేవారు. ఒకసారి రాజ్‌భవన్‌లో డిన్నర్ ఇచ్చారు. ఆ డిన్నర్‌లో యువరాజుకు ఒక వైపు జహీర్ అంకుల్, మరో వైపు నేను కూర్చున్నాం. ఆయన పాటియాలాకు వెళ్లిన తర్వాత నాకు ఒక ఉత్తరం రాశారు. అది ఇప్పటికీ నా దగ్గర పదిలంగా ఉంది.

## ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవి మన ఇంటిని ఆధార్ అడ్రస్‌గా మార్చుకున్నట్టే..!



ఆడపిల్ల పుడితే శ్రీలక్ష్మి మన ఇంటిని ఆధార్ అడ్రస్‌గా మార్చుకున్నట్టే. ఆడపిల్ల నవ్వితే నట్టింట చందమామ తిష్టవేసినట్టే. ఆడపిల్ల లేని ఇల్లు బంగళా అయినా బోసిపోవాల్సిందే. ఆడపిల్లను కన్న తల్లిదండ్రులు అదృష్టవంతులు. మనల్ని కన్నతల్లి, మనం కన్న చిట్టితల్లి. ఇద్దరు అమ్మలు ఉన్నట్టే.

అక్టోబర్ 11.. పౌర హక్కుల కార్యకర్త ఎలనార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజు. ఇదే రోజును అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ప్రకటించింది ఐక్యరాజ్య సమితి. బాలికల విద్య, పోషణ, హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ.. తదితర అంశాల పట్ల ఈ రూపంలో అయినా ప్రజలకు అవగాహన కల్పించాలనేది ఆ సంస్థ ఆలోచన. 'ఇది మా సమయం.. మా హక్కులు.. మా భవిష్యత్తు' ఈ ఏడాది బాలికా దినోత్సవ నినాదం. బాలబాలికలు.. ఇద్దరూ సమానమే. కించిత్ కూడా వివక్ష వద్దు. బాలురతో పోలిస్తే.. బాలిక ఎందులోనూ తక్కువ కాదు. అన్ని రంగాల్లోనూ అబ్బాయిలతో సమానంగా పోటీపడుతున్నది. ర్యాంకులు సాధిస్తున్నది. సీట్లు తెచ్చుకుంటున్నది. ఐఏఎస్, ఐపీఎస్ తదితర సర్వీసుల్లోనూ సింహభాగం తనకే. అయినా, సమాజంలో ఆడపిల్లల పట్ల అనాదరణ తగ్గడం లేదు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే గర్భస్రావానికి సిద్ధ పడుతున్న కుటుంబాలూ ఉన్నాయి. ఇంతకు మించిన అమానవీయత లేదు.

**చట్టమూ ఉంది..**

భ్రూణ హత్యలను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం 'గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నియంత్రణ, దురుపయోగ నివారణ చట్టం–1994' తీసుకొచ్చింది. దానికి కొన్ని సవరణలూ చేసింది. పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అనేది నిర్ధారించడమే కాదు, అడగడమూ నేరమే. గర్భిణి వయసు ముప్పై అయిదు దాటినప్పుడు.. రెండుసార్లు లేదా అంతకు మించి కానీ గర్భస్రావం జరిగినప్పుడు.. హానికరమైన మందులు, అణు ధార్మికశక్తి, అంటు వ్యాధులు, రసాయనాల ప్రభావానికి గురైనప్పుడు.. ఆమె కుటుంబంలో మానసిక వికలాంగులు, జన్యుసంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నవారు ఉన్నప్పుడు.. మాత్రమే లింగ నిర్ధారణ పరీక్షలకు అనుమతిస్తారు. నేరాన్ని ప్రోత్సహించడమూ నేరంతో సమానమే. అనాలోచిత గర్భస్రావాలు తల్లి ప్రాణానికి కూడా ముప్పే. ఇప్పటి వరకూ జరిగిన అన్యాయం చాలు. ఇక నుంచి అయినా.. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదువనిద్దాం, బతకనిద్దాం.

**దియా లోకా.. సాహితీ రాధ..**

ఈ ఇద్దరు హైదరాబాదీ బాలికలు ఓ తీవ్ర సమస్యకు పరిష్కారం కనుగొన్నారు. 'ఇ–సైకిల్' పేరుతో ఎన్జీవోను స్థాపించి.. ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌కు పూనుకొన్నారు. ఆ సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కు గుర్తింపుగా అమెరికాకు చెందిన 'టీచ్ ద ఫ్యూచర్' సంస్థ 'నెక్ట్స్ జనరేషన్ ఫోర్‌సైట్ ప్రాక్టీషనర్స్, యంగ్ వాయిసెస్' పురస్కారాన్ని అందించింది. అంతర్జాతీయంగా నాలుగు వందల యాభై బృందాలతో పోటీపడి అంతిమ విజేతలుగా నిలిచారు ఇద్దరూ. దియా లోకా చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, సాహితి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో చదువు తున్నారు. 'పుట్టిన కుటుంబంలో కానీ, చదువుతున్న విద్యాసంస్థల్లో కానీ.. బాలికలు అనే కారణంతో ఎవరూ మా పట్ల వివక్ష చూపలేదు. మా ఆలోచనల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారు కూడా' అంటారు ఇద్దరూ. ఆ బాలికల లక్ష్యం ఒకటే.. భవిష్యత్ తరాలకోసం ఈ భూగోళాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడం.

## తీయని కానుకలిస్తాం!






చాక్లెట్లు అతిగా తినే పిల్లలని మందలిస్తుంటాం కానీ.. డార్క్‌చాక్లెట్‌లో బోలెడు పోషకాలు ఉంటాయి అనే ఆడెపు విజయలక్ష్మి పిల్లలకూ, పెద్దలకు వాటినే అందమైన కానుకలుగా అందిస్తున్నారు. డార్క్‌చాక్లెట్ తయారీనే ఉపాధిగా మార్చుకుని కార్పొరేట్ సంస్థలకు వాటిని చక్కటి బహుమతులుగా రూపొందించి ఇస్తున్నారు.

మా సొంతూరు కరీంనగర్. బీఏ బీఎడ్ అయ్యాక చేస్తే ప్రభుత్వ ఉద్యోగమే చేయాలి అనుకోలేదు. ఖాళీగా ఉండకుండా ఏదో ఒకటి చేస్తే చాలనుకున్నాను. మావారు ఔషధ రంగంలో ఉండేవారు. దాంతో డార్క్‌చాక్లెట్‌కి క్యాన్సర్‌తో పాటూ ఇతర అనారోగ్య సమస్యలపై పోరాడే సుగుణాలున్నాయని తెలుసుకున్నా. చాక్లెట్ తయారీ నేర్చుకున్న తర్వాత మార్కెట్‌లో ఉన్న చాక్లెట్ల నాణ్యత గురించి తెలుసుకున్నాను. వాటిల్లో చాలా మటుకు కోకో శాతం 70శాతం కన్నా తక్కువ ఉన్నవే. అవంత మంచివి కావు. దాంతో జాతీయ పోషకాహార నిబంధనల ప్రకారం 82 శాతం కోకో ఉండేలా ఫాండెంట్, క్రిఒల్లో పేర్లతో డార్క్, మిల్క్, వైట్ తరహా చాక్లెట్ల తయారీ చేపట్టా. మధుమేహులకు కూడా ఈ పోషకాలని అందించడం కోసం చక్కెర రహితంగా చేయడం మొదలుపెట్టా. మొదట్లో వీటిని పెళ్లిళ్లూ, పుట్టినరోజులూ వంటి ప్రత్యేక సందర్భాలకే అందించేవాళ్లం. వీటి నాణ్యత బాగుండటంతో బ్యాంకులూ, కార్పొరేట్ సంస్థలకూ అందించడం మొదలుపెట్టా. మెడ్‌మేనార్ ఆర్గానిక్స్, లివాన్ హెల్త్‌కేర్, కీసాన్ ఫార్మాస్యుటికల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, లక్ష్మీవిలాస్, గాయత్రీ బ్యాంకు వంటివి మా వినియోగదారుల జాబితాలో కొన్ని!







## ఇదీ వ్యాయామమే..

**అద్దం ముందు నిలబడిన ప్రతిసారీ పశ్చాత్తాపం దహిస్తుంది. ఎంతకీ బరువు తగ్గడం లేదనే బాధ వేధిస్తుంది. ఇలాంటప్పుడు, ఏదో ఓ వ్యాయామాన్ని దినచర్యలో భాగం చేసుకోవడం మంచిదే. కసరత్తు కుదరనప్పుడు ఈ ప్రయత్నాలూ చేయవచ్చు..**



ఉదయాన్నే వ్యాయామం లేదా వాకింగ్‌కు అవకాశం లేకపోతే.. కనీసం ఓ పదినిమిషాలు యోగాసనాలు వేయవచ్చు. ఒంటికి చెమట పట్టేలా గార్డెనింగ్ లాంటి పనులు చేసినా మంచిదే.

బ్రేక్‌ఫాస్ట్ ఆ రోజుకు సరిపడా ఇంధనాన్ని ఇస్తుంది. కాబట్టి అల్పాహారాన్ని తప్పించి లేదా తగ్గించి బరువు తగ్గాలనుకోవడం అపోహే. పైగా అది మరింత ఆకలికి, మరింత తిండిపోతుతనానికి దారితీస్తుంది.

రోజూ ఓ రెండు గంటలైనా ఫోన్‌లో మాట్లాడుతూ గడిపేస్తాం. అదేదో అటూ ఇటూ నడుస్తూ ముచ్చట్లు పెడితే వాకింగ్ అయినట్టే కదా!

చూయింగ్ గమ్ నమలడం ముఖ కండరాలకు మంచి వ్యాయామం. ఇలాంటి అలవాటు ఉన్నవారు

చిరుతిళ్ల జోలికి వెళ్లరని ఓ అధ్యయన సారాంశం.

రాత్రివేళ త్వరగా తినేసి, తొందరగా నిద్రకు ఉపక్రమించడం అధిక బరువును దించుకోడానికి ఉత్తమ మార్గమని చెబుతున్నారు నిపుణులు.

వాటర్ బాటిల్ పక్కన పెట్టుకోకుండా.. అప్పుడప్పుడూ కిచెన్ వరకూ వెళ్లి నీళ్లు తాగడం కూడా చిన్నపాటి వ్యాయామమే. దీనివల్ల శరీరానికి సరిపడా తేమ అందుతుంది.



## ఉద్యోగులకు ఇన్ఫీ తీపి కబురు.. ఫిబ్రవరిలో వేతనాల పెంపు..!




**న్యూఢిల్లీ-నవభూమి:** కొత్త ఏడాది దేశీయ ఐటీ దిగ్గజం 'ఇన్ఫోసిస్' తన ఉద్యోగులకు తీపి కబురు చెప్పనున్నట్లు తెలిసింది. అతి త్వరలో ఉద్యోగులకు వేతనాల పెంపును ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. వచ్చే నెల అంటే ఫిబ్రవరి నెల నుంచే వేతనాల పెంపును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన లెటర్స్ ఫిబ్రవరిలో ఉద్యోగుల చేతికి అందుతాయని సదరు వర్గాలు పేర్కొంటున్నాయి. వేతనాల పెంపు సమాచారం మొదట జాబ్ లెవల్ 5లోని ( %యిశీఎ శ్రీవజవశ్రీ% 5) ఉద్యోగులకు అందుతుందని తెలిసింది. జాబ్ లెవల్ 6 ఆపై ఉన్న వారికి మార్చిలో వేతనాల పెంపుకు సంబంధించిన లేఖలు అందనున్నాయని తెలుస్తోంది. అయితే జీతాల పెంపు వార్తలపై ఇన్ఫోసిస్( %×అటశీంఎం%) ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జేఎల్5లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, సీనియర్ ఇంజినీర్లు, సిస్టం ఇంజినీర్లు, కన్సల్టెంట్లు ఉంటారు.




## హెచ్-1బీ వీసాలపై ఆధార పడం.. తేల్చేసిన హెచ్‌సీఎల్ టెక్..!




**న్యూఢిల్లీ-నవభూమి:** హెచ్-1బీ వీసా పై ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో భారత ఐటీ కంపెనీలకు హెచ్-1బీ వీసాల జారీపై ప్రభావం పడుతుందని తెలుస్తోంది. దీనిపై హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ రామచంద్రన్ సుందరరాజన్ స్పందిస్తూ.. తమ సంస్థ హెచ్-1బీ వీసా లపై ఆధారపడి పని చేయబోదని సోమవారం మీడియాకు చెప్పారు. ట్రంప్ హయాంలో ఐటీ బిజినెస్ మీద ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు.'అమెరికాలో పని చేస్తున్న మా ఉద్యోగుల్లో దాదాపు 80శాతం స్థానికులే. ఐటీ పరిశ్రమలో హెచ్1 బీ వీసాపై మా కంపెనీ ఆధారపడటం తక్కువ. ఇది ఇప్పుడు కొత్తేమీ కాదు. నాలుగేండ్ల క్రితం ఇదే పరిస్థితి ఎదురైంది. మేం ఉద్యోగుల నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇస్తూ స్వావలంభన సాధించాం'అని రామచంద్రన్ సుందర రాజన్ చెప్పారు. ప్రతియేటా తమ సంస్థకు జారీ చేస్తున్న హెచ్-1బీ వీసాల సంఖ్య దీన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ప్రతియేటా తమ సంస్థకు జారీ అయ్యే హెచ్-1బీ వీసా లు 500-1000 మధ్యే ఉంటాయన్నారు. సోమవారం ప్రకటించిన మూడో త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ రూ.4,591కోట్ల నికర లాభం గడించింది.

## బహ్రెయిన్ నుంచి 1.9 కిలోల బంగారం స్మగ్లింగ్..కస్టమ్స్ కస్టడీలోకి దంపతులు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద బంగారం స్మగ్లింగ్ చేస్తున్న దంపతులను కస్టమ్స్ అధికారులు అరెస్ట్ చేశారు. వారు అక్రమంగా తరలిస్తున్న బంగారం విలువ రూ.1.41 కోట్లు ఉంటుందని తెలుస్తున్నది. బహ్రెయిన్ నుంచి ఆదివారం వారిద్దరు విమానంలో వచ్చారని కస్టమ్స్ అధికారులు చెప్పారు. ట్రాలీ బ్యాగ్ లైనింగ్ లోపల 1.5కిలోల బంగారాన్ని దాచి పెట్టారని, దాని విలువ రూ.1.11 కోట్లు ఉంటుందని తెలిపారు.పురుషుడి వద్ద గల బ్యాగ్‌లో 15 సిల్వర్ కలర్డ్ మెటల్ వైర్లలో బంగారం, మహిళా ప్రయాణికురాలి ట్రాలీ బ్యాగ్‌లో నాలుగురు సిల్వర్ కలర్డ్ వైర్లలో బంగారం దొరికిందన్నారు. తాము బహ్రెయిన్ నుంచి వచ్చినట్లు విచారణలో దంపతులు తెలిపారు. మొత్తం 1.9 కిలోల బంగారం విలువ రూ.1.41 కోట్లు ఉంటుందన్నారు. మొత్తం బంగారాన్ని జప్తు చేసుకున్నట్లు, అక్రమంగా బంగారం తరలిస్తున్న భార్యాభర్తలను అరెస్ట్ చేశామని కస్టమ్స్ అధికారులు వివరించారు.

## ఎల్లుండి కూడా బ్యాంకులకు హాలీడే.. సంక్రాంతి సెలవు పొడిగించిన ఏపీ సర్కార్!




**న్యూఢిల్లీ-నవభూమి:** సంక్రాంతి సెలవుల విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఉద్యోగులకు మరో రోజు కూడా హాలీడే ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నాడు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025 ప్రభుత్వ సెలవుల్లో ఏపీ ప్రభుత్వరంగ బ్యాంకులకు జనవరి 14వ తేదీ మాత్రమే సంక్రాంతి సెలవుగా ప్రకటించారు. కనుమ రోజు అంటే బుధవారం నాడు బ్యాంకులను యథావిధిగా తెరవాల్సి ఉంటుంది. దీంతో కనుమ నాడు( ఈ నెల 15న) కూడా సెలవు ప్రకటించాలని కూటమి ప్రభుత్వాన్ని యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, ఏపీ స్టేట్ యూనియన్ కోరింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఏపీ సర్కార్.. బ్యాంకులకు అదనంగా మరో రోజు కూడా సెలవును పొడిగించింది.తాజా నిర్ణయం ప్రకారం గతేడాది డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నెంబర్ 2116కు సవరణలు చేసింది. ఈ మేరకు సోమవారం నాడు జీవో నెం.73ను విడుదల చేసింది.

## స్టాక్ మార్కెట్ తగ్గినా.. వీటిలో భారీగా పెరుగుతున్న పెట్టుబడులు..

**న్యూఢిల్లీ-నవభూమి:** మాజంలో పెట్టుబడుల అవసరం పెరిగిపోతున్న నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్‌లు పెట్టుబడిదారులలో మరింత ప్రాధాన్యత పొందుతున్నాయి. ముఖ్యంగా 2024లో మ్యూచువల్ ఫండ్ హౌస్‌లు 239 న్యూ ఫండ్ ఆఫరింగ్స్ ను ప్రారంభించగా, అందులోనూ పెట్టుబడిదారులు రూ. 1.18 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారు. ఈ ట్రెండ్ ఇన్వెస్టర్లకు మ్యూచువల్ ఫండ్ పథకాలు ఎంతగానో ఆకర్షణీయంగా మారాయని చాటిచెప్పుతుంది.

ఇప్పుడు మనం చూస్తున్న స్టాక్ మార్కెట్‌పరిస్థితుల పరంగా 2024లో మార్కెట్ గరిష్ట స్థాయిలను చేరుకున్నాయి. ఆ క్రమంలో మార్కెట్లో హెచ్చుతగ్గులు, పతనాలు కొనసాగుతూనే ఉన్నాయి.

## నెలకు రూ.20 వేల పింఛన్.. ఎవరు అర్హులు, ఎప్పటి నుంచి ఇవ్వబోతున్నారంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఒడిశా సర్కారు ఆ రాష్ట్రంలోని పలువురికి బంపరాఫర్ ఇచ్చింది. ముఖ్యంగా వారికి నెలకు 20 వేలు రూపాయల పెన్షన్ ఇవ్వబోతున్నట్లు ఈరోజు ప్రకటించింది. అంతేకాకుండా అర్హులకు వైద్య ప్రయోజనాలను కూడా అందిస్తామని చెప్పింది. అయితే ఈ పథకం జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రాబోతుందని వివరించింది. అయితే ఈ పథకానికి అర్హులు ఎవరు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎందుకు సర్కారు ఇంత పెద్ద మొత్తం పింఛన్ అందజేస్తుందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఒడిశా ప్రభుత్వం తాజాగా అదిరిపోయే పింఛన్ పథకాన్ని తీసుకు వచ్చింది. ముఖ్యంగా రాష్ట్రంలో అప్పట్లో జైలుకు వెళ్లిన వారికి నెలకు 20 వేల రూపాయల పింఛన్ అందించబోతున్నట్లు సోమవారం రోజు ప్రకటించింది. జనవరి 1వ తేదీ నుంచి ఈ పథకం అమల్లోకి తీసుకు వస్తున్నట్లు వివరించింది. అసలు జైలుకు వెళ్లిన వారికి ఇంత మొత్తంలో పెన్షన్ ఏంటి.. వారెందుకు జైలుకు వెళ్లారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.1975 జూన్ 25వ తేదీన అప్పటి భారత దేశ ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించారు. 1977 మార్చి 21వ తేదీ వరకు ఈ ఎమర్జెన్సీని కొనసాగించారు. అయితే అప్పుడు ప్రభుత్వానికి, ఈ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి ఎవరైతే జైల్లకు వెళ్లారో వారే ఈ పథకానికి అర్హులు అని వివరించింది. దేశవ్యాప్తంగా వేలాది మంది అప్పట్లో జైలుకు వెళ్లగా.. ఒడిశా నుంచి కొంది వందల మంది ఆ పోరాటంలో పాల్గొన్నారు. జైలు జీవితన్నాని అనుభవించారు. అయితే జైలుకు వెళ్లి ఇప్పటికీ ప్రాణాలతో ఉన్న వారికి ఒడిశా సర్కారు నెలకు 20 వేల రూపాయల పింఛన్ అందించేందుకు సిద్ధం అయింది.జనవరి 1వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు.. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈరోజు వెల్లడించారు. పింఛన్‌తో పాటు వారి వైద్య ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ఈనెల 2వ తేదీన ఈ పింఛన్‌కు సంబంధించిన డిక్లరేషన్ విడుదల చేసిన సీఎం.. ఈరోజు అధికారిక ప్రకటన ఇచ్చారు. ముఖ్యంగా అర్హులైన ప్రతీ ఒక్కరూ పెన్షన్‌తో పాటు వైద్య ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.


ముఖ్యంగా ఒడిశాలోని ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీలు.. అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేస్తాయని సీఎం వెల్లడిచారు. ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల కోసం.. ఆరోగ్య శాఖ ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు. అలాగే లబ్ధిదారులు దేశ వ్యతిరేక కార్యకలాపాలు లేదా నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించినా, న్యాయస్థానం ద్వారా శిక్ష పడినా ప్రయోజనాలను ఉపసంహరించుకుంటామని స్పష్టం చేశారు.తప్పుడు పత్రాలు సృష్టించి ప్రయోజనాలు పొందినా కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తప్పుడు పత్రాల వల్ల పింఛన్ పొంది.. తర్వాత దొరికితే ఏడాదికి 12 శాతం వడ్డీతో తిరిగి డబ్బులు కట్టించుకుంటామని కూడా వివరించారు. ఎమర్జెన్సీ సమయంలో శిక్ష అనుభవించిన వారికి పెన్షన్‌లు అందించడం ఒడిశానే ప్రారంభించలేదు. అనేక రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి వాళ్లకు పింఛన్‌లు అందిస్తున్నాయి. ముఖ్యంగా హర్యానా, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, రాజస్థాన్, అస్సాంలలో ఎమర్జెన్సీ పెన్షన్ పథకం నడుస్తోంది.

## భారత్‌లో యాపిల్ జోరు... రికార్డ్ స్థాయిలో ఎగుమతుల హుషారు!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్ లో యాపిల్ ఐఫోన్ల ఎగుమతులు రికార్డ్ స్థాయిలో పెరుగుతున్నాయి. ఇందులో భాగంగా... 2024లో భారత్ నుంచి ఎగుమతి అయిన ఐ ఫోన్ల విలువ రూ. లక్ష కోట్ల మైలురాయిని చేరుకున్నాయని చెబుతున్నారు. ఈ మేరకు.. సుమారు రూ.1.08 లక్షల కోట్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేస్తినట్లు క ఢ ూ నా లొ న ్తు ం డ ట ం సంచలనంగా మారింది. అవును... 2024లో భారత్ నుంచి యాపిల్ సుమారు 12.8 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేసినట్లు చెబుతున్నారు. అంటే... ఈ ఎగుమతుల విలువ సుమారు రూ.1.08 లక్షల కోట్లన్నమాట. దీంతో.. గత ఏడాది ఎగుమతుల్లో 42% వృద్ధి నమోదైనట్లు చెబుతుండగా.. దేశీయ ఉత్పత్తి 46% పెరిగి రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుందని అంటున్నారు. షాకింగ్ రిపోర్ట్... హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎన్ని మరణాలో తెలుసా? ఫాక్స్ కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ వంటీ కంపెనీల రాకతో దేశీయంగా తయారీ రంగాన్ని మరింత పరుగులు పెట్టించేందుకు అమలుచేస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం గణనీయ ఫలితాలు అందిస్తోందని అంటారు. ఈ సమయంలో... 1,85,000 ప్రత్యక్ష ఉద్యోగాలు లభించాయి. అందులో 70% మందికి పైగా స్త్రీలు ఉన్నారని చెప్పడం గమనార్హ. ఈ నేపథ్యంలో... భారత్ లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్లూ కాలర్ ఉద్యోగ సృష్టికర్తగా యాపిల్ నిలిచింది. ఈ హవా ఇలానే కొనసాగితే రానున్న సంవత్సరాల్లో యాపిల్ సుమారు 20 బిలియన్ డాలర్ల వార్షిక ఉత్పత్తిని చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా... భారత్ వాటా 14 నుంచి 26 శాతం కంటే ఎక్కువ పెరగొచ్చని భావిస్తున్నారు.

## ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 16శాతం వృద్ధి..
## రూ.16.90 లక్షల కోట్లకు చేరిన టాక్స్..!




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 15.88 శాతం వృద్ధి చెందాయి. 2024 ఏప్రిల్ నుంచి ఈ నెల 12వ తేదీ వరకూ సుమారు రూ.16.90 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నులు వసూలయ్యాయని కేంద్ర ప్రభుత్వం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. నాన్ కార్పొరేట్ పన్నులు.. ప్రధానంగా వ్యక్తిగత ఆదాయం పన్ను రూ.8.74లక్షల కోట్ల పై చిలుకు వసూలైందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) తెలిపింది. గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ నెల 12వరకూ నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు సుమారు రూ.7.68లక్షల కోట్లు అని వెల్లడించింది. నెట్ సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ (ఎస్‌టీటీ) రూపేణా రూ.44,538 కోట్లు వసూలైందని సీబీడీటీ తెలిపింది. ఇదే కాలంలో టాక్స్ రీఫండ్స్ 42.49 శాతం వృద్ధితో రూ.3.74లక్షల కోట్లకు చేరుకున్నాయి.గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈనెల 12 వరకూ స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 20 శాతం వృద్ధితో రూ.20.64 లక్షల కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.22.07లక్షల కోట్లు ఉంటాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నారు. ఇందులో కార్పొరేట్ పన్ను వసూళు రూ.10.24లక్షల కోట్లు, వ్యక్తిగత ఆదాయం పన్ను, ఇతర పన్ను వసూళ్లు రూ.11.87 లక్షల కోట్లు ఉంటాయని కేంద్రం అంచనా వేసింది.

## నాలుగు రోజుల్లో రూ.24.69 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హుష్‌కాకి..!



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజులుగా 'బేర్'మంటున్నాయి. నాలుగు సెషన్లలో ఇన్వెస్టర్లు రూ.24.69 లక్షల కోట్ల సంపద కోల్పోయారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, నిరంతరం విదేశీ నిధుల ఉపసంహరణతోపాటు ఉద్యోగాల కల్పన మెరుగుదలతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గింపు అవకాశాలు సన్నగిల్లాయి. మరోవైపు, ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ గత రెండేండ్లలో తొలిసారి జీవిత కాల కనిష్టానికి పతనమైంది.ఫలితంగా ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలహీన పడింది. దీంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ గత శుక్రవారం.. 1048.90 పాయింట్ల నష్టంతో 76,330.01 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.24,69,243.3కోట్లు కోల్పోయి రూ.4,17,05,906.74 కోట్ల వద్ద నిలిచింది. అంతే కాదు శుక్రవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.82 లక్షల కోట్ల డాలర్ల దిగువకు పతనమైంది. సోమవారం ఇన్వెస్టర్లు రూ.12.61 లక్షల కోట్లు కోల్పోయారు.సెగెటివ్ సెంటిమెంట్ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ నెలలో రూ.20 వేల కోట్ల విలువ గల పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. రష్యా ముడి చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ 1.43 శాతం పుంజుకుని 80.90 డాలర్ల వద్ద ట్రేడయింది. బీఎస్ఈలో 3562 షేర్లు నష్టపోగా, 555 స్టాక్స్ లాభ పడ్డాయి. మరో 131 స్టాక్స్ యథాతథంగా కొనసాగాయి.

## కొనుగోలుదారులకు 'పసిడి' షాక్..! హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..?

**న్యూఢిల్లీ-నవభూమి:** పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. వరుసగా ఐదో సెషన్‌లో ధరలు పెరిగాయి. సోమవారం మార్కెట్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ రూ.100 పెరిగి.. తులానికి రూ.80,660కి చేరింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో బంగారం ధర రూ.1,660 వరకు వరకు పెరిగింది. ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో రూపాయి బలహీనపడింది. దాంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాపై విధించి కొత్త ఆంక్షల కారణంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దాంతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి. అలాగే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో చాలామంది మంది బంగారంపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు.దీనికి తోడు వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండడంతో బంగారం ధర విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.73,550కి చేరింది. 24 క్యారెట్ల పసిడి రూ.80,220 మార్క్‌ని దాటింది. చెన్నైలో 22 క్యారెట్స్ పసిడి రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్స్ బంగారం రూ.80,070కి చేరింది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.80,070కి పెరిగింది. ఇక వెండి ధర సైతం భారీగా పెరిగింది. రూ.వెయ్యి పెరిగి.. కిలోకు రూ.1.02లక్షలు పలుకుతున్నది.

## 45 రోజుల వేడుక.. రూ. 2,00,000 లక్షల కోట్ల బిజినెస్..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తర్ ప్రదేశ్(లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈరోజు (జనవరి 13) నుంచి మహా కుంభమేళా 2025 2025) ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంగమ పవిత్ర జలాల్లో స్నానం చేసేందుకు కోట్లాది మంది భక్తులు ప్రయాగ్ రాజ్ చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా గంగా, యమున, సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం ఆచరించి, పూజలు చేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో కుంభమేళాలో పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు.

కుంభమేళా భారతదేశంలోని నాలుగు ప్రధాన పవిత్ర స్థలాలలో జరుగుతుంది. హరిద్వార్ (ఉత్తరాఖండ్), ఉజ్జయిని (మధ్యప్రదేశ్), నాసిక్ (మహారాష్ట్ర), ప్రయాగ్‌రాజ్ (ఉత్తర్ ప్రదేశ్). ఈ సంవత్సరం ప్రధాన అమృత స్నానాలు జనవరి 14 (మకర సంక్రాంతి), జనవరి 29 (మౌని అమావాస్య), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహాశివరాత్రి) తేదీలలో ఉంటాయి. దీంతో ఈ సంవత్సరం మహా కుంభమేళాకు 40 కోట్లకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా. ఇది అమెరికా, రష్యా మొత్తం జనాభా కంటే ఎక్కువ కావడం విశేషం. ఈ మహా కుంభమేళా నిర్వహణ కోసం ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 7,000 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించింది. ఫిబ్రవరి 26 వరకు కొనసాగే ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు కూడా శుభప్రదం అవుతుంది. ఈ మహా కుంభమేళా కారణంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం మహా కుంభమేళా 2025 ద్వారా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు సగటున రూ. 5,000 ఖర్చు చేస్తే, ఈ కార్యక్రమం నుంచి వచ్చే మొత్తం ఆదాయం రూ.2 లక్షల కోట్లు అవుతుందని అంచనా. కొన్ని అంచనాల ప్రకారం భక్తుల తలసరి వ్యయం రూ. 10,000 వరకు చేరవచ్చని చెబుతున్నారు. అయితే అయితే మొత్తం ఆర్థిక ప్రభావం రూ. 4 లక్షల కోట్లకు చేరుకుంటుందని చెబుతున్నారు. దీంతో యూపీ జీడీపీ 1 శాతానికి పైగా పెరుగుతుందని అంచనా. అయితే 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అర్ధ కుంభమేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1.2 లక్షల కోట్లు వచ్చిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇటీవల అన్నారు. ఈసారి మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. దీంతో ఈసారి మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రకారం మహా కుంభమేళా నుంచి వివిధ పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నారు. ప్యాకేజ్డ్ ఫుడ్స్, వాటర్, బిస్కెట్లు, జ్యూస్‌లు, ఇతర ఆహార పదార్థాల వ్యాపారం దాదాపు రూ.20,000 కోట్ల టర్నోవర్‌ను సృష్టిస్తుందని అంచనా. దీంతోపాటు ప్రసాదం, మతపరమైన దుస్తులు, నూనె, దీపాలు, గంగా జలం, విగ్రహాలు, ధూపం కర్రలు, మతపరమైన పుస్తకాలు వంటి ఇతర ఉత్పత్తుల ద్వారా రూ. 20,000 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**ట్రావెల్ ప్యాకేజీలు..**


ఇది కాకుండా స్థానిక, అంతర్రాష్ట్ర సేవలు, సరుకు రవాణా, టాక్సీ సేవలను కలిగి ఉన్న రవాణా, లాజిస్టిక్స్ రంగం రూ. 10,000 కోట్లు రానుంది. టూర్ గైడ్‌లు, ట్రావెల్ ప్యాకేజీల వంటి పర్యాటక సేవల నుంచి కూడా రూ.10,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే ఛాన్సుంది. తాత్కాలిక వైద్య శిబిరాలు, ఆయుర్వేద ఉత్పత్తులు, మందుల ద్వారా రూ.3,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా వేశారు. వినోదం, ప్రకటనలు, ప్రచార కార్యకలాపాల ద్వారా మరో రూ. 10,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా.

## ఎయిర్ ఇండియాకు 'రూపాయి' కష్టాలు

**న్యూఢిల్లీ-నవభూమి:** డాలర్‌తో రూపాయి మారకం రేటు పతనం దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాను భయపెడుతోంది. దీంతో ఖర్చులు పెరిగి లాభాలకూ గండి పడుతుందని కంపెనీ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ (సీఎఫఓ) నిపుణ్ అగర్వాల్ ఆందోళన వ్యక్తం చేశారు. డాలర్‌తో రూపాయి పతనం ఎయిర్ ఇండియాకే గాక, ఇతర విమానయాన సంస్థలకూ నష్టమేనన్నారు. ఉద్యోగుల జీతాలు తప్ప.. తమ ఇతర ఖర్చులన్నీ డాలర్లలో ఉండడం ఇందుకు ప్రధాన కారణమన్నారు. అయితే విదేశాలకు వెళ్లే ప్రయాణికుల నుంచి విదేశీ కరెన్సీలలో వసూలు చేసే టిక్కెట్ల చార్జీలు కొంతలో కొంత తమను ఆదుకునే అవకాశం ఉందన్నారు.



## ప్రయాగ్‌రాజ్‌లో భక్తజన సందోహం.. తొలిరోజే కోటి మంది పుణ్యస్నానాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** మహా కుంభమేళాకు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. తొలి రోజే భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్రయాగ్ రాజ్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తజన సందోహంతో త్రివేణి సంగమంలోని పుష్కర ఘాట్‌లన్నీ కిటకిటలాడుతున్నాయి. భారీ సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని, పుణ్య స్నానాలు ఆచరించి, మహా కుంభమేళాలో పాల్గొంటున్నారు.తొలిరోజైన సోమవారం మధ్యాహ్నం 3 గంటల వరకు దాదాపు ఒక కోటి మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజే ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు కుంభమేళాలో పాల్గొంటే మొత్తం 45 రోజుల్లో వచ్చే భక్తుల సంఖ్య అంచనాలకు మించి 45 కోట్లను దాటే అవకాశం ఉంది. ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాల కోసం భక్తకోటి తరలివచ్చిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## హెల్మెట్ లేకపోతే పెట్రోల్ బంద్.. రోడ్డు ప్రమాదాల నివారణకు సర్కార్ సరికొత్త ఆలోచన



**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా బండి తీసుకుని పెట్రోల్ బంక్‌కు వెళ్లి డబ్బులు ఇస్తే పెట్రోల్ పోస్తారు. అయితే ఇక నుంచి హెల్మెట్ పెట్టుకోకుండా వెళ్తే మాత్రం పెట్రోల్ పోయడానికి సిబ్బంది నిరాకరిస్తారు. ఎందుకంటే అక్కడి ప్రభుత్వం కఠిన నిబంధనలు తీసుకువచ్చింది. హెల్మెట్ పెట్టుకోకుండా వచ్చిన బైక్ రైడర్లకు పెట్రోల్ పోయవద్దంటూ కొత్త ఆదేశాలు ఇచ్చింది. బైక్ నడిపేవారితోపాటు వెనుక కూర్చున్న వారికి కూడా హెల్మెట్ ఉండాలని నిబంధన తెచ్చింది. పెట్రోల్ బంకుల ముందు బోర్డులు పెట్టాలని యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది.
రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. పలు స్వచ్ఛంద సంస్థలు అనేక చర్యలు చేపడుతూ ఉంటారు. అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. అయినా కొందరు మాత్రం నిబంధనలు పాటించకుండా రోడ్లపై ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే హెల్మెట్ లేకపోవడం వల్ల చనిపోయే వారి సంఖ్య పెరుగుతుండటం.. జరుగుతున్న ప్రమాదాల్లో ఇలాంటి వారే ఎక్కువ ఉండటం ఇప్పుడు తీవ్ర ఆందోళనకరంగా మారింది. అందుకే హెల్మెట్ పెట్టుకోకపోతే ట్రాఫిక్ పోలీసులు భారీగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా ట్రాఫిక్ పోలీసులకు తప్పించుకుంటూ హెల్మెట్ పెట్టుకోకుండా వెళ్లే వారి సంఖ్య భారీగానే ఉంది. ఈ నేపథ్యంలోనే ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హెల్మెట్ పెట్టుకోని వారికి పెట్రోల్ పోయవద్దని పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. హెల్మెట్ ఉన్నవారికి మాత్రమే పెట్రోల్ పోయాలని సూచించారు.రాష్ట్రంలో ద్విచక్ర వాహనాల ప్రమాదాలను తగ్గించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ రవాణా శాఖ ఈ "నో హెల్మెట్.. నో పెట్రోల్" అనే కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి పెట్రోల్ పోయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో 75 జిల్లాల కలెక్టర్లకు యూపీ రవాణాశాఖ కమిషనర్ బ్రజేష్ నారాయణ సింగ్ లేఖలు పంపించారు. బైక్ నడిపేవారితోపాటు వెనుక కూర్చున్నవారు సైతం కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించేందుకు పెట్రోల్ బంకుల ముందు 'నో హెల్మెట్, నో ఫ్యూయెల్' అనే బోర్డులను ప్రదర్శించాలని సూచించారు.

## అమరావతిలో వైసీపీ 'పంట' పండుతోంది..



**న్యూఢిల్లీ-నవభూమి:**నవ్యాంధ్ర రాజధాని అమరావతిని అభివృద్ధి చేసేందుకు, ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం నానా ప్రయాసలు పడుతోంది. అప్పులు తెచ్చి.. నిధులు కేటాయించి.. కేంద్రాన్నికోరి.. ఇలా వివిధ రూపాల్లో అమరావతిని పూర్తి చేసేందుకు కంకణం కట్టుకుంది. అయితే.. గత ఐదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వం రాజధానిని పడకేసింది. ఒక్కపనిని చేపట్టకపోగా మూడు రాజధానుల పేరుతో అసలు రాజధానిని అటకెక్కించే ప్రయత్నం చేసింది. అనేక న్యాయపోరాటాల ఫలితంగా రాజధాని ఆగింది. కూటమి రాకతో అభివృద్ధి పరుగులు పెడుతోంది. అయితే.. ఇప్పుడు ఇదే అమరావతిపై వైసీపీ నాయకులు మరో రూపంలో దాడి చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ రాజధాని ప్రాంతంలో ఖాళీగా ఉన్న భూములను కొందరు వైసీపీ సానుభూతిపరులు.. సాగు చేస్తు న్నారు. వీరికి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల అండ ఉందని సమాచారం. దీంతో కీలకమైన రాజధాని ప్రాంతీయ అభివృద్ధి స్థలం(సీఆర్‌డీఏ)లో పంటల కోసం భూములు దున్నుతున్నారు. మరికొందరు ఇక్కడ పంటలు కూడా సాగు చేస్తున్నారు. అయితే.. ఈ విషయాలు ఇంకా ప్రభుత్వం దృష్టికి రాలేదని.. అధికారులకు తెలిసి కూడా మౌనంగా ఉన్నారని.. పెద్ద ఎత్తున రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఆరోపిస్తున్నారు. దీంతోవారి పంట పండుతోందని స్థానికులు చెబుతున్నారు. సుమారు 18 నుంచి 20 ఎకరాల స్థలంలో పంటలు వేశారని తెలిపారు. కొందరు పశుగ్రాసం పండిస్తే.. మరికొందరు వరి, మొక్కజొన్న పంటలు వేసినట్టు స్థానిక రైతులు చెబుతున్నారు. సెంటిమెంటు అడ్డు పెట్టి.. రైతులు ఇలా పంటలు వేయడాన్ని అధికారులు తప్పుబడుతున్నారు. అలాగని చర్యలు తీసుకునేందు కు వెనుకాడుతున్నారు. దీనికి కారణం రైతు అనే సెంటిమెంటు అడ్డు వస్తోందన్న టాక్ వినిపిస్తోంది. తాము జోక్యం చేసుకుని పంటలను దున్నేస్తే.. రైతుల పక్షాన వైసీపీ ఆందోళనలకు దిగి.. యాగీ చేసే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అంతేకాదు.. ఇది ప్రభుత్వానికి కూడామచ్చ తెచ్చే అవకాశం ఉందని భావిస్తున్న అధికారులు సదరు పంటలు కోతకు వచ్చి.. పూర్తయ్యే వరకు ఏమీ చేయలేమని చెప్పడం గమనార్హం. మరి దీనిపై సీఎం చంద్రబాబు ఎలా స్పందిస్తారో చూడాలి.

## బక్కచిక్కిపోతున్న రూపాయి... వారి సెంటిమెంట్ దెబ్బతింటుందా?

**న్యూఢిల్లీ-నవభూమి:**గత కొన్ని రోజులుగా అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి రోజురోజుకీ బక్కచిక్కిపోతోంది. ఈ క్రమంలో... తాజాగా సోమవారం ఉదయం ఓపెనింగ్ ట్రేడ్ లో సరికొత్త జీవితకాల కనిష్టాన్ని తాకింది. ఇందులో భాగంగా.. 23 పైసలు బలహీనపడి చరిత్రలో తొలిసారి 86.27కు చేరుకుంది. ఈ నేపథ్యంలో సోమవారం 86.61 వద్ద స్థిరపడింది. అవును... అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి ఇటీవల వరుసగా బక్కచిక్కిపోతూ కనిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం 86.61 వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో... రుపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే భారతదేశానికి ఇబ్బందులు తప్పవనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఒక్కసారీ కప్పు కొట్టలేదు కానీ..ఆ ఐపీఎల్ జట్టుకు 17 మంది కెప్టెన్లు ఈ సమయంలో.. పరిస్థితులు ఇలానే కొనసాగితే.. వాణిజ్యలోటు, కరెంట్ అకౌంట్ లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు దారితీయవచ్చని అంటున్నారు. ఫలితంగా... ఈ పరిస్థితులు పెట్టుబడిదారుల సెంటిమెంట్ ను దెబ్బతీసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నాడు భారీ నష్టాల్లో ముగిశాయి. సోమవారం ఉదయం నష్టాల్లోనే ప్రారంభమైన సూచీలు రోజంతా కూడా అదేబాటలో పయనించాయి. ప్రధానంగా... ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్.డీ.ఎఫ్.సీ. బ్యాంక్, ఎల్ - టీ, జొమాటో షేర్లలో విక్రయాలు సూచీలపై మరింత ఒత్తిడి పెంచిన పరిస్థితి. ఫలితంగా... సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా పడిపోగా.. నిఫ్టీ 23,100 దిగువన ముగిసింది. ఈ సమయ్యాంలో... టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ అండ్ బ్యాంక్, హెచ్.యూ.ఎల్. షేర్లు మాత్రమే లాభపడ్డాయి.

## మహా కుంభమేళలో విగ్రహం.. వివాదం

**న్యూఢిల్లీ-నవభూమి:**ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభ మేళ సోమవారం ప్రారంభమైంది. దేశ విదేశాలకు చెందిన వారు సైతం ఈ మహాకుంభ మేళలో పాల్గొంటున్నారు. అయితే మహాకుంభమేళ నిర్వహిస్తున్న ప్రాంతంలో శిబిరాన్ని ఏర్పాటు చేసి.. అందులో సమాజవాదీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్ విగ్రహం ఏర్పాటు చేయడంపై వివాదం చెలరేగింది. దీనిపై పలువురు సాధువులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే అఖిల భారతీయ అఖార పరిషత్ సైతం వ్యతిరేకించింది. ఈ పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్ర పురి కాస్తా ఘాటుగా స్పందించారు. ములాయం సింగ్ యాదవ్.. హిందూ వ్యతిరేకి.. సనతాన ధర్మ వ్యతిరేకి అని ఆయన స్పష్టం చేశారు. సమాజంలోని ప్రజలను సైతం చంపారని చెప్పడానికే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని పురి తెలిపారు. అయితే ములాయం సింగ్ విగ్రహాన్ని ఈ సమయంలో ఇక్కడ ఏర్పాటు చేయడం తమకు అభ్యంతరం అయితే లేదన్నారు. ఎందుకంటే ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని గుర్తు చేశారు.కానీ మహాకుంభమేళ జరుగుతోన్న సమయంలో.. ఈ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఆ పార్టీ వ్యక్తులు.. ఏం సందేశం ఇవ్వాలనుకొంటున్నారని పురీ ప్రశ్నించారు. అయోధ్య రామమందిరం ఉద్యమంలో.. ఆయన సహకారం అందించారో అందరికి తెలిసిందేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హిందూ, సనాతన వ్యతిరేకిగానే కాకుండా.. ముస్లింలకు ఆయన అనుకూలంగా ఉన్నారని పూరి సోదాహరణగా వివరించారు. మరోవైపు పూరి వ్యాఖ్యలకు హిందూ సమాజంలోని పలు సాధువుల నుంచి మద్దతు రోజు రోజుకు పెరుగుతోంది.
2 నుంచి మూడు అడుగులున్న ములాయం సింగ్ యాదవ్.. విగ్రాహాన్ని మహా కుంభమేళ ప్రాంతంలోని శిబిరంలో ఏర్పాటు చేసినట్లు సమాజవాదీ పార్టీ నాయకుడు, ప్రతిపక్ష నేత మాతా ప్రసాద్ పాండే ప్రకటించారు.

## బిలియనీర్ల గుప్పిట్లో దేశం: రాహుల్



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై లోక్‌సభలో ప్రతిపక్ష రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు గుప్పించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో మోదీ, కేజ్రీవాల్ విఫలమయ్యారని తప్పుపట్టారు. ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరిందని, పేదవాళ్లు మరితం పేదలుగా మారుతుంటే, సంపన్నులు మరింత సంపన్నులవుతున్నారని అన్నారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అరవింద్ కేజ్రీవాల్ ఒక్కసారైనా అదానీ గురించి మాట్లాడటం మీరు చూశారా? బిలియనీర్ల దేశం మాకవసరం లేదు" అని రాహుల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాహుల్ సోమవారంనాడు శ్రీకారం చుడుతూ సీలాంపూర్ ప్రాంతంలో జరిగిన 'జై బాపు, జై భీం, జై సంవిధాన్' ర్యాలీలో పాల్గొన్నారు.

**రాజ్యాంగ విధ్వంసం, విద్వేష వ్యాప్తి**

రాజ్యాంగాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ధ్వంసం చేస్తున్నాయని, విద్వేష వ్యాప్తి చేస్తున్నాయని రాహుల్ విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణకు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ 4,000 కిలోమీటర్లు తాను ప్రయాణించానని చెప్పారు. "డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంపై మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతిరోజూ దాడి చేస్తూనే ఉన్నారు. దేశంలోని విద్వేశాన్ని జయించగలిగేది ఒక్క ప్రేమ మాత్రమే. తామేదైనా చేయగలమనే బిలియనీర్ల ఇండియా మాకు అవసరం లేదు. అంబానీ, అదానీ వంటి వారు దేశాన్ని కొనేసి, అన్ని వ్యాపారాలను తమ అధీనంలోకి తెచ్చుకున్నారు" అని రాహుల్ విమర్శించారు.

**కేజ్రీవాల్ చేసిందేమిటి?**

ఢిల్లీని పారిస్‌గా మారుస్తామని, అవినీతిని నిర్మూలిస్తామని కేజ్రీవాల్ ప్రచారం చేశారనీ, కానీ కాలుష్యం పెరిగిందని, ద్రవ్యోల్బణం తారాస్థాయిలో ఉందని రాహుల్ అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్, కులగణనను కేజ్రీవాల్ కోరుకుంటున్నారా అని ప్రజలు ఆయనను ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే గతంలో ఢిల్లీని ఏవిధంగా అభివృద్ధి చేశామో ఆ విధంగా చేసి చూపిస్తామని, ఆ పని కేజ్రీవాల్ కానీ, బీజేపీ కానీ చేయలేదని రాహుల్ స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో 'ఇండియా'కూటమి భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, ఆప్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## కుంభమేళా చేరుకున్న బాహుబలి బాబా.. 800 కిలోమీటర్లకుపైగా సైకిల్ ప్రయాణం





**న్యూఢిల్లీ-నవభూమి:**ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో 2025 జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ప్రపంచంలోని అతిపెద్ద అధ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటి. ఈ వేడుకలో పాల్గొనేందుకు కొట్లాది మంది భక్తులు దేశంతోపాటు విదేశాల నుంచి కూడా తరలి వస్తున్నారు. 2025 మహా కుంభమేళా ప్రత్యేకత ఏమిటంటే, ఇది 12 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. అందుకే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక మంది వచ్చేస్తున్నారు. ఈ మేళా నేడు మొదలు కాగా గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ వద్ద లక్షలాది మంది భక్తులు తమ పుణ్యస్నానాలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు కోటి మందికిపైగా భక్తులు వచ్చారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే క్రమంలో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ్‌లో పాల్గొనేందుకు పంజాబ్ నుంచి 800 కిలోమీటర్లకుపైగా సైకిల్‌పై ప్రయాణిస్తూ రామ్ బాహుబలి దాస్ అలియాస్ 'బాహుబలి బాబా(%దీఖుఖ్ట్రబఝిశ్రీఅ దీఖుఝి%)' వచ్చారు. బాహుబలి బాబా పంజాబ్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారు. ఆయన పండితుడిగా కొనసాగుతున్నారు. ఆ కుంభ్ మేళాలో పాల్గొనడం కోసం ఆయన సైకిల్‌పై ప్రయాణిస్తూ వచ్చారు. పంజాబ్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వందల కిలోమీటర్లు ప్రయాణించి చేరుకున్నారు. అందుకే ఆయనను బాహుబలి బాబాగా అని పిలుస్తారని అంటున్నారు. సాధారణ వ్యక్తులకు ఇన్ని కిలోమీటర్ల సైకిల్ ప్రయాణం చాలా కష్టకరమైన ప్రయాణమని చెప్పవచ్చు.
అనేక కష్టాలను ఎదుర్కొని...కానీ బాహుబలి బాబా ఆహారం, విశ్రాంతి వంటి వాటి గురించి ఆలోచించకుండా ప్రయాణం చేయడం గ్రేట్ అని పలువురు చెబుతున్నారు. ఇలాంటి కష్టాలను ఎదుర్కొంటున్నప్పుడు ఆయన మానసిక స్థితి మరింత బలంగా నిశ్చయంగా తయారవుతుందని అంటున్నారు. ప్రయాగ్ రాజ్ చేరుకున్న తర్వాత తన కోరిక మేరకు ఆధ్యాత్మికత ప్రయాణం చేసి చేరుకోవడం అద్భుతంగా ఉందని ఆయన వెల్లడించారు. ఇక్కడకు వచ్చిన తరువాత తన జీవితంలో కొత్తదనం, శాంతిని అనుభూతి చెందినట్లు చెప్పారు. మహా కుంభ్ మేళా పుణ్యస్నానంలో పాల్గొనడం, ఆధ్యాత్మికత పొందడం మరింత ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ప్రత్యేక ఏర్పాట్లు..ఈ క్రమంలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభ్ మేళా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మంది భక్తులని ఆకర్షిస్తుంది. ఈ కుంభ్ మేళాకు హాజరయ్యే అనేక మంది భక్తులు పలు రకాలుగా తరలివస్తున్నారు. మరోవైపు ఈ కార్యక్రమం కోసం యూపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 10 వేల మందికిపైగా పోలీసులను ఏర్పాటు చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తుంది. దీంతోపాటు వీఐపీలకు ప్రత్యేక కాటేజీ సౌకర్యాలను సిద్ధం చేసింది. దీంతోపాటు ఇక్కడికి చేరుకునేందుకు 30 వేలకుపైగా రైళ్లను కూడా రైల్వే శాఖ ప్రకటించింది.

## మహా కుంభమేళాలో ములాయం సింగ్ విగ్రహం.. సమాజ్‌వాదీ పార్టీపై తీవ్ర విమర్శలు



**లక్నో-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ వద్ద మహా కుంభమేళా సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కుంభమేళాలో యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ విగ్రహాన్ని ప్రతిష్టించడంతో సమాజ్‌వాదీ పార్టీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. ములాయం విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో సాధువులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ములాయం సింగ్ యాదవ్ స్మృతి సేవా సంస్థాన్ సెక్టార్ 16లోని శిబిరంలో ఏర్పాటు చేశారు. రెండు నుంచి మూడు అడుగుల ఎత్తులో ఉన్న ములాయం విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించినట్లు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు మాతా ప్రసాద్ పాండే ఆదివారం తెలిపారు.అయితే ములాయం విగ్రహ ఏర్పాటును అఖిల భారతీయ అఖార పరిషత్ తీవ్రంగా విమర్శించారు. పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్ర పూరి మాట్లాడుతూ.. ములాయం సింగ్ యాదవ్ హిందూ వ్యతిరేకి అని మండిపడ్డారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఆయన పని చేశారని విమర్శలు గుప్పించారు. ములాయం విగ్రహం ఏర్పాటుకు మేం వ్యతిరేకం కాదు.. ఆయన యూపీకి సీఎంగా పని చేశారు. కానీ మహా కుంభమేళాలో ములాయం విగ్రహాన్ని ప్రతిష్టించడం సరికాదు. ఈ విగ్రహ ఏర్పాటుతో యూపీలో ఆయన చేసిన అరాచకాలు, అల్లర్లు, మతవిద్వేషాలు గుర్తుకు వచ్చేలా ఉందన్నారు. ఈ దేశ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు ఎస్పీ నేతలు. రామమందిర ఉద్యమంలో ఆయన సహకారం ఏమిటో అందరికీ తెలుసు. ఆయన ఎప్పుడూ హిందూ వ్యతిరేకి, సనాతన ధర్మానికి వ్యతిరేకి, ముస్లింలకు అనుకూలంగా ఉండేవారు అని రవీంద్ర పూరి పేర్కొన్నారు.ములాయం సింగ్ యాదవ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. కేంద్ర మాజీ రక్షణ శాఖ మంత్రిగా కూడా సేవలందించారు. 10 సార్లు ఎమ్మెల్యేగా, ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మెయిన్‌పురి, అజాంఘర్ నియోజకవర్గాల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు. 2022 అక్టోబర్ 10న ములాయం చనిపోయారు.

## యూపీ సర్కారుకు కాసులు కురిపించనున్న మహాకుంభమేళా.. ఎన్ని లక్షల కోట్లో తెలుసా..?



**న్యూఢిల్లీ-నవభూమి:**ఉత్తరప్రదేశ్ లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా యమునా సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం.కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు.కాగా 2019లో జరిగిన అర్థ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

## సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ హఠాన్మరణం

### సంతాపం తెలిపిన సీఎం



**హైదరాబాద్-నవభూమి:**సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ (55) హఠాన్మరణం చెందారు. కర్ణాటకలోని గోకర్ణ శ్రీ మురుదేశ్వర ఆలయంలో దర్శనం ముగించుకుని ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు తిరిగొస్తుండగా ఛాతీలో నొప్పితో కుప్పకూలాడు. దీంతో ఆయన కుటుంబసభ్యులు హుటాహుటిన భత్కల్‌లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ అనిల్‌కుమార్ తుదిశ్వాస విడిచారు.
సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ అనేక ప్రసిద్ధ దినపత్రికల్లో జర్నలిస్టుగా సుదీర్ఘంగా సేవలందిచారు. 1994లో 'న్యూస్ టైమ్' రిపోర్టర్‌గా కెరీర్ ఆరంభించిన ఆయన.. టీఎన్ఐ చెన్నై, ఏపీ టైమ్స్, డైలీ హిందీ మిలాప్ వంటి ప్రముఖ దినపత్రికల్లో పనిచేశారు. స్వతంత్ర వార్తలో బ్యూరో ఇన్‌చార్జిగా 12 ఏళ్లపాటు సేవలందించారు. ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లో ఆరేళ్లు పనిచేశారు. అనంతరం 2022లో తెలంగాణ టుడే దినపత్రికలో చేరారు. హైదరాబాద్‌లోని సఫిల్‌గూడలో అనిల్‌కుమార్ నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య ఆషా, ఇద్దరు పిల్లలు రష్మి, రాహుల్ ఉన్నారు.సీఎం దిగ్భ్రాంతి..సీనియర్ జర్నలిస్టు అనిల్‌కుమార్ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్టుగా అనిల్ కుమార్ పత్రికారంగానికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.

# పొంగళ్ బొనాంజా.. తలైవా జైలర్ 2 అనౌన్స్‌మెంట్ టీజర్ వచ్చేస్తుంది.. !



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ -కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కు మార్‌తో సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ చేయబోతున్నాడని తెలిసిందే. తలైవా ఇప్పటికే కూలీ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఇదిలాఉంటే మూవీ లవర్స్, అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న జైలర్ 2 అప్‌డేట్ రానే వచ్చింది.జైలర్ 2 భారీ ప్రకటన ఉండబోతుందని ఇటీవలే వార్తలు కూడా వచ్చాయి. తాజాగా దీనిపై స్పష్టత వచ్చేసింది. పొంగళ్ కానుకగా జైలర్ 2 అనౌన్స్‌మెంట్ టీజర్ రేపు గ్రాండ్‌గా లాంచ్ కాబోతుంది. దీనిపై అధికారిక ప్రకటన కూడా చేశారు మేకర్స్.మరోవైపు జైలర్‌కు సంబంధించి రెండు వెర్షన్ల ప్రోమోలు రెడీ అయ్యాయని కోలీవుడ్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. తాజా టాక్ ప్రకారం యూట్యూబ్ వెర్షన్ కోసం నిమిషాల 3 సెకన్ల వీడియోను..వీచీ యూట్యూబ్ నిమిషాల 23 సెకన్ల థియేటర్ వెర్షన్ ప్రోమోను రెడీ చేశారని సమాచారం. ఇంకేంటి మరి రెండు వెర్షన్లను ఎంజాయ్ చేసేందుకు రెడీగా ఉండండి.జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించగా.. సీక్వెల్‌లోని పాత్రలపై క్లారిటీ రావాల్సి ఉంది. రజినీకాంత్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో చేస్తున్న కూలీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

నవచిత్ర






నందమూరి బాలకృష్ణ మాస్ స్టామినా మరోసారి బాక్సాఫీస్ వద్ద హోరెత్తించింది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన డాకు మహారాజ్ సినిమా మంచి హైప్ మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్‌పై నాగవంశీ నిర్మించారు. సినిమాకు సంబంధించిన ట్రైలర్స్ మంచి బజ్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఇక సినిమా టాక్ ఎలా ఉన్నా కూడా బాలయ్య మాస్ యాక్షన్ డోస్ క్లిక్కయినట్లు అర్థమవుతుంది. ఇక బాక్సాఫీస్ వద్ద డాకు మహారాజ్ సినిమా మొదటి రోజు నుంచే భారీ కలెక్షన్లను రాబట్టింది. థమన్ అందించిన నేపథ్య సంగీతం, బాలయ్య పవర్‌ఫుల్ ఫెర్ఫార్మెన్స్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్స్ సందడి మొదటి షో నుంచే కనిపించింది. టికెట్ కౌంటర్ల వద్ద అభిమానుల తాకిడి అధికంగా ఉండటంతో, తొలి రోజు కలెక్షన్లు అంచనాలకు మించిన స్థాయిలో వచ్చాయి. డాకు మహారాజ్ సినిమా మాస్ ఆడియన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటూ మంచి వసూళ్లు రాబట్టింది. బాలయ్య క్రేజ్‌తో పాటు బాబీ దర్శకత్వంలో

## డాకు మహారాజ్ బాక్సాఫీస్: మొదటి రోజే సెన్సేషన్..

రూపొందిన కథ, స్క్రీన్ ప్లే సినిమాను మరింత బలంగా నిలబెట్టాయి. సంక్రాంతి సీజన్‌ను పురస్కరించుకుని ఫ్యామిలీ ఆడియన్స్ కూడా థియేటర్లకు రాగా, మౌత్ టాక్ కూడా సినిమాకు అనుకూలంగా మారింది. ముఖ్యంగా బాలయ్య యాక్షన్ సీక్వెన్సులు ప్రేక్షకులకు కిక్కిచ్చినట్లు అర్థమవుతుంది. సినిమా ప్రీ-రిలీజ్ బిజినెస్ కూడా అత్యంత భారీగా జరిగింది. ప్రస్తుతంగా వస్తున్న వసూళ్లతో బ్రేక్ ఈవెన్ మార్క్‌కి చేరడం పెద్ద సవాలుగా అనిపించడంలేదు. ఇకపై కూడా వీకెండ్ వసూళ్లు అదే స్థాయిలో కొనసాగితే సినిమా సూపర్ హిట్‌గా నిలిచే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల కాలంలో బాలయ్య సినిమాలకు మంచి మార్కెట్ ఏర్పడిన సంగతి తెలిసిందే. డాకు మహారాజ్ కూడా అదే విధంగా బాక్సాఫీస్ రన్‌లో దూసుకుపోతోంది. నైజాంలో సినిమా అత్యధిక వసూళ్లు రాబట్టిన విషయం గమనార్హం. ఇక్కడి నుంచే సినిమా తొలి రోజున మంచి షేర్‌ను సాధించింది. డాకు మహారాజ్ తొలి రోజు ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ కలెక్షన్లు (షేర్): 1. నైజాం: 4.07 కోట్లు 2. ఉత్తరాంధ్ర: 1.92 కోట్లు 3. గుంటూరు: 4.00 కోట్లు 4. కృష్ణా: 1.75 కోట్లు 5. తూర్పు గోదావరి: 1.95 కోట్లు 6. పశ్చిమ గోదావరి: 1.75 కోట్లు 7. నెల్లూరు: 1.51 కోట్లు

# 'కూలీ' ఫ్లాష్ బ్యాక్ లో నాగార్జున



సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ చిత్రం తెరకెక్కు తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. స్టోరీ లైన్ కూడా బయటకు వచ్చేసింది. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రమని లోకేష్ రివీల్ చేసాడు. ఇందులో రజనీ గోల్డ్ స్మగ్లర్ పాత్రలో కనిపించను న్నారు. లోకేష్ మార్క్ విక్రమ్ తరహాలోనే మేకింగ్ ఉంటుందని అంతా భావిస్తున్నా రు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన మరో హింట్ లీక్ అయింది. ఈ చిత్రాన్ని మే 1న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకో కారణం ఉందంటున్నారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా రిలీజ్ అవ్వడంతో? ఈ సినిమా మూల కథాంశం కార్మికులకు సంబంధించిందని కొత్త అంశం తెరపైకి వచ్చింది. 1960 కార్మికుల నేపథ్యంలో కొన్ని ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ ఉంటాయి. ఆ ఫ్లాష్ బ్యాక్ లో నాగార్జున పాత్ర చాలా బలంగా ఉంటుందిట.షాకింగ్ సీక్రెట్స్‌తో చరణ్ 'అన్‌స్టాపబుల్' పార్ట్ 2 నెవ్వర్ బిఫోర్ నాగార్జున తెరపైకి కనిపిస్తాడని అంటున్నారు. ఆ ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లోనే రజనీ-నాగ్ పాత్రలు నువ్వా? నేనా? అన్న రేంజ్‌లో పోటాపోటీగా ఉంటాయిట. నాగార్జున పాత్ర ప్రజెంట్ సిచ్వేషన్ కు అన్వయిస్తూ ఆ పాత్రకు కొనసాగింపుగా ఉపేంద్ర తెరపైకి వస్తుందిట. ఇదంతా ప్రజెంట్ లో నడిచే కథ అని అంటున్నారు. అదే నిజమైతే ప్రజెంట్ స్టోరీలో నాగార్జున పాత్ర ఉండదని తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. లోకేష్ సినిమాల్లో హీరోకు ఎలాగూ హీరోయిన్ ఉండదు. లియో లో విజయ్ ఇమేజ్ కోసం త్రిషను హీరోయిన్ గా పెట్టారు. కానీ కూలీలో ఆ ఛాన్స్ లేదు. సినిమాలో మాత్రం శ్రుతి హాసన్ ఓ కీలక పాత్ర పోషిస్తుంది. మెయిన్ ఫీమేల్ లీడ్ శ్రుతిదే. శోభిన సాహూర్, సత్యరాజ్ నటిస్తున్నారు. అమీర్ ఖాన్ కూడా గెస్ట్ రోల్ పోషిస్తున్నారు.

# డాకు మహరాణులు స్పెషల్ అట్రాక్షన్..!



బాలకృష్ణ, బాబీ కాంబోలో వచ్చిన డాకు మహారాజ్ సినిమాకి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. సినిమాకు అన్ని చోట్ల డీసెంట్ ఓపెనింగ్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ సభ్యులు సినిమా హిట్ అంటూ సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు, సినిమా యూనిట్ సభ్యులు అంతా సక్సెస్ పార్టీ చేసుకున్నారు. త్వరలో అనంతపురంలో భారీ ఎత్తున విజయోత్సవ వేడుక జరుపుకుంటామని అధికారికంగా నిర్మాత నాగవంశీ ప్రకటించాడు. సినిమాలో బాలకృష్ణ యాక్షన్ సన్నివేశాలతో పాటు ముగ్గురు ముద్దుగుమ్మలు చాలా స్పెషల్‌గా నిలిచారంటూ సినీ విశ్లేషకులతో పాటు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా ప్రగ్యా జైస్వాల్ కనిపించింది. సినిమాలో ఆమె పాత్ర నిడివి కొంత సమయం అయినా కీలకమైన డాకు సన్నివేశాల్లో ఆమె కనిపించడం వల్ల ఆకట్టుకుంది. ప్రగ్యా జైస్వాల్ మెయిన్ లీడ్ హీరోయిన్ అయినా ఫస్ట్ హాఫ్ మొత్తం బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా అందంతో మెప్పించింది. పోలీస్ ఆఫీసర్‌గా ఊర్వశి రౌతేలా కనిపించింది. ఆ సన్నివేశాల్లో ఊర్వశి అదరగొట్టింది. ఒకటి రెండు యాక్షన్ సన్నివేశాల్లోనూ తన సత్తా చాటింది. ఇక దబిడి దిబిడి సాంగ్‌తో మతి పోగొట్టింది. డాన్స్ విషయంలో మరోసారి తెలుగు ప్రేక్షకులు ఊర్వశి గురించి మాట్లాడుకునే రేంజ్‌లో డాన్స్ చేసి మెప్పించింది. ఇక ఈ సినిమాలో కనిపించిన మరో ముద్దుగుమ్మ శ్రద్ధా శ్రీనాథ్. ఈమె బాలకృష్ణకు జోడీగా నటించకున్నా సినిమాలో అత్యంత కీలకమైన పాత్రలో నటించింది. తక్కువ సమయం కనిపించినా కథ మెయిన్‌గా ఆమె చుట్టూ తిరుగుతూ ఉంటుంది. చివర్లో ఆమె పాత్ర ద్వారా వచ్చే ట్విస్ట్‌కి ప్రేక్షకుల మతి పోతుంది. కలెక్టర్ పాత్రలో శ్రద్ధా ఆకట్టుకుంది. నటనతో మరోసారి తన ప్రతిభ చాటుకుంది. మొదట నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర అనే ప్రచారం జరిగింది. కానీ ఊహకు అందని విధంగా ఆమె పాత్ర ఈ సినిమాలో ఉంది. అలా ముగ్గురు ముద్దుగుమ్మలు సినిమాలో మెయిన్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. డాకు మహారాజ్ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు ఓవర్ హై వోల్టేజ్ స్థాయికి చేరినప్పుడు ఈ ముగ్గురు హీరోయిన్స్ అందంతో బ్యాలన్స్ చేశారని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఊర్వశి రౌతేలా కనిపించే ఫస్ట్ హాఫ్ సన్నివేశాలు బాగున్నాయి. ఆమె కనిపించే సన్నివేశాలకు మాస్ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. ఊర్వశి రౌతేలా తెలుగు ఫిల్మ్ మేకర్స్‌కి లక్కీ ఛామ్‌గా మారింది. బాబీ గత చిత్రం వాల్తేరు వీరయ్య సినిమాలోనూ ఊర్వశి రౌతేలా నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోగా, ఇప్పుడు మరోసారి తెలుగులో ఊర్వశికి దర్శకుడు బాబీ ద్వారా మంచి విజయం దక్కింది.
కనుక ముందు ముందు టాలీవుడ్‌లో ఊర్వశి మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి.

# బదులు తీర్చుకుంటున్న తారక్, బన్నీ ఫ్యాన్స్!




ఈ రోజుల్లో సోషల్ మీడియా పుణ్యమా అని ఆన్ లైన్ ఫ్యాన్ వార్స్ ఎంత తీవ్ర స్థాయికి చేరుకున్నాయో తెలిసిందే. అభిమానులు అంటే ఒకప్పుడు తమ హీరోను ఆరాధించడం, ఆ హీరో సినిమాలను భుజాలపై మోయడం.. వాటిని హిట్ చేయడానికి తమ వంతు ప్రయత్నం చేయడం.. ఇలాగే ఉండేది. కానీ ఇప్పుడు అవతలి హీరోలను సోషల్ మీడియాలో దూషించడం, కించపరచడం. వాళ్ల సినిమాల మీద నెగెటివిటీ స్ప్రెడ్ చేసి ఫ్లాప్ చేయడానికి తమ వంతు ప్రయత్నం చేయడం.. ఇలా ఉంది వరస. ఈ రెండో పద్ధతికే అందరూ ప్రయారిటీ ఇస్తున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రోజు రోజుకూ ఈ ట్రెండ్ తీవ్ర రూపం దాల్చుతోంది. సంక్రాంతి సినిమాల్లో ఒకటైన 'గేమ్ చేంజర్' మీద తీవ్ర స్థాయిలో జరుగుతున్న విష ప్రచారం ఈ ట్రెండు ఎంత ప్రమాదకరమో తెలియజేస్తోంది. 'గేమ్ చేంజర్' యుఎస్ షోలు పూర్తయ్యాయో లేదో 'డిజాస్టర్ గేమ్ చేంజర్' అంటూ హ్యాష్ ట్యాగ్ పెద్ద ఎత్తున ట్రెండ్ అయింది. టాక్ కొంచెం మిక్స్‌గా ఉన్నప్పటికీ మరీ డిజాస్టర్ అనదగ్గ సినిమా కాదిది. కానీ వరుసగా నెగెటివ్ హ్యాష్ ట్యాగ్స్ పెట్టి ట్రెండ్ చేశారు. తొలి రోజు కలెక్షన్ల పోస్టర్ బయటికి రాగానే అవి ఫేక్ కలెక్షన్లు అంటూ 'గ్లోబల్ ఫ్రాడ్ రామ్ చరణ్' అంటే హ్యాట్ ట్యాగ్‌ను వైరల్ చేశారు. ఇప్పటికీ అది కొనసాగుతోంది. ఇది ప్రధానంగా జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ పనే అనడంలో సందేహం లేదు. ఎందుకంటే రామ్ చరణ్ వెనుక ఉండే మెగా ఫ్యాన్స్ మీద వాళ్ళ అంత గుర్రుగా ఉన్నారు. గత ఏడాది దేవర రిలీజైనపుడు, పుష్ప-2 వచ్చినపుడు దాని మీద మెగా ఫ్యాన్స్ విపరీతమైన నెగెటివ్ ప్రచారం వారి ఆరోపణ. ఈ రెండు సినిమాలు రిలీజైనపుడు ఒక వర్గం సోషల్ మీడియాలో డ్యూటీ ఎక్కి ఆ సినిమాల మీద ప్రతికూల ప్రచారం చేసిన మాట వాస్తవం. మెగా ఫ్యాన్స్ అంటే నందమూరి హీరోలను శత్రువులుగా చూస్తారు. కొన్ని కారణాల వల్ల వారిలో బన్నీ పట్ల కూడా వ్యతిరేకత నెలకొంది. నేపథ్యంలోనే వాళ్లు దేవర, పుష్ప-2 సినిమాల నెగెటివిటీ చూపించారు. అందుకు ఇప్పుడు తారక్, బన్నీ ఫ్యాన్స్ బదులు తీర్చుకుంటున్నట్లుగా కనిపిస్తోంది.

# టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా గాడినపడడం సవాలే : బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా..



టెస్టుల్లో భారత జట్టు ఇబ్బందిపడుతోందని బీసీసీఐ కొత్త కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా అంగీకరించారు. రెడ్ బాల్ ఫార్మాట్‌లో జట్టు మళ్లీ గాడినపడడం ఓ సవాల్‌గా అని పేర్కొన్నారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టుల్లో టీమిండియా ఘోరంగా ఓటమిపాలైంది. దాంతో ప్రపంచ టెస్ట్ చాంపియన్స్ షిప్ ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరిగే సిరీస్, చాంపియన్స్ ట్రోఫీపై దృష్టి సారించామని.. బీసీసీఐ నిపుణులతో మాట్లాడి సానుకూల ఫలితాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తుందని సైకియా పేర్కొన్నారు.భారత్ సిరీస్‌ల వారీగా ముందుకు వెళ్తుందని.. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరిగి పరిమిత ఓవర్ల సిరీస్‌పై దృష్టి సారిస్తుందన్నారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లో టీమిండియా బాగా రాణించలేదని అందరికీ తెలుసునని.. ఇదే పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ప్రస్తుతం స్వదేశంలో ఇంగ్లాండ్‌తో సిరీస్ ఉంటుందని.. ఆ తర్వాత దుబాయి వేదికగా చాంపియన్స్ ట్రోఫీలో ఉడాల్సి ఉందని.. ఒకేసారి ఒక టోర్నమెంట్ గురించి మాత్రమే ఆలోచిస్తున్నామని తెలిపారు. గత రెండురోజుల్లో చాలా అంశాలపై చర్చించామని.. ఎదురైన ఎదురుదెబ్బల నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. చర్చల్లో సానుకూల ఫలితాల కోసం నిపుణుల అభిప్రాయాన్ని తీసుకుంటున్నామని చెప్పారు. ఐసీసీ అధ్యక్షుడు, మాజీ బీసీసీఐ కార్యదర్శి జై షా బాధ్యతలను తాను వ ు ు ం ద ్ ు s ్ ు తీసుకెళ్లాలనుకుంటున్నానన్నారు.ఆదివారం జరిగిన బీసీసీఐ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సైకియా కార్యదర్శిగా నియామకమయ్యారు. జై షా స్థానంలో సైకియా బాధ్యతలు చేపట్టారు.

# విరాట్ కోహ్లీ వల్లే అంబటి రాయుడి కెరీర్ నాశనం..!



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీపై మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప సంచలన వ్యాఖ్యలు చేశాడు. 2019 వరల్డ్ కప్ జట్టులో తెలుగు క్రికెటర్ అంబటి రాయుడుకు అవకాశం దక్కకపోవడానికి విరాట్ కోహ్లీయే కారణమని ఆరోపించాడు. అతని కెరియర్ నాశనం అవడానికి కారణం విరాట్ కారణమని వ్యాఖ్యానించాడు. రాయుడు అంటే కోహ్లీకి నచ్చదని.. అందుకే 2019 వన్డే ప్రపంచకప్ జట్టు నుంచి చివరి నిమిషంలో తప్పించినట్లుగా ఊతప్ప తెలిపాడు. ఆ వరల్డ్ కప్ జట్టులో రాయుడికి ఎంపికయ్యే అవకాశాలు చాలా ఎక్కువగానే ఉన్నాయి. అయితే, జట్టును ప్రకటించిన సమయంలో పేరు మాత్రం కనిపించలేదు. దాంతో మనస్థాపానికి గురైన రాయుడు ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెటర్ నుంచి గుడ్‌బై చెప్పాడు. అతని స్థానంలో ఆల్‌రౌండ్ విజయ్ శంకర్‌కు అవకాశం ఇచ్చింది. అతను బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్ చేయగల త్రీడీ ప్లేయర్ అంటూ అప్పటి చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రెస్‌మీట్‌లో పేర్కొన్నారు.ఓ ఇంటర్వ్యూ రాబిన్ ఊతప్ప మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీకి ఎవరైనా నచ్చకపోయినా అతన్ని పక్కనపెట్టేస్తాడని.. తనకు సరిగా అనిపించకపోయినా అవకాశాలు ఇవ్వడని.. అందుకు అంబటి రాయుడు ఉదాహరణ అని తెలిపాడు.

నవక్రీడ

# చాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా జట్టు ఎంపిక..



ఈ ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా జట్టును ప్రకటించింది. టెంబా బావుమా నాయకత్వంలో ఐసీసీ ఈవెంట్‌లో దక్షిణాఫ్రికాలోకి బరిలోకి దిగనున్నది. గాయాలతో జాతీయ జట్టుకు దూరమైన ఫాస్ట్ బౌలర్లు లుంగీ ఎంగిడీ, అన్రిచ్ అన్రిచ్ నోర్జేను సైతం ఎంపిక చేసింది. జట్టుల్లో ఐదుగురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు స్పిన్నర్లకు అవకాశం ఇచ్చింది. బావుమా నాయకత్వంలో దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో చాంపియన్స్ ట్రోఫీలోనూ టీమ్ కప్ నెగ్గాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నది. చాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్థాన్‌తో కలిసి గ్రూప్-బీలో ఉంది.

ఇద్దరు ఫాస్ట్ బౌలర్ల రీ ఎంట్రీ..

గత నెలలో అన్రిచ్ కాలికి గాయమైంది. దాంతో పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఎన్గిడీ సైతం గాయం కారణంగా శ్రీలంక, పాకిస్థాన్‌తో జరిగిన వన్డే దూరమయ్యాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు చేరింది. ఆ సమయంలో జట్టు ప్రదర్శన అద్భుత ప్రదర్శన చేసింది. సెమీ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఖంగుతిన్నది. ఆ టోర్నమెంట్‌లోనూ టెంబా బావుమా కెప్టెన్‌గా వ్యవహరించాడు. చాంపియన్స్ ట్రోఫీకి సైతం బావుమానే

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**